నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం | మార్చి 11, 2025 | www.navatelangana.com



తాగునీటికి.. కటకట

- కస్తాల గ్రామంలో బిందె నీటి కోసం రోజంతా శ్రమించాల్సిందే
- పూర్తిగా ఎండిపోయిన బోర్లు
- నీటి సమస్య పరిష్కరించాలని గ్రామస్తుల వేడుకోలు

చండూరు మండలంలోని కస్తాల గ్రామం లో తాగునీటి కోసం గ్రామస్తులు అల్లాడుతున్నారు. నిత్యావసరాలు అటు ఉంచితే... దప్పిక తీర్చుకునేందుకు బిందె నీటి కోసం రోజంతా శ్రమించాల్సి వస్తుంది. భూగర్భజలాలు అడుగంటి పోవడంతో అనేక బోర్లు వేసినా చుక్కనీరు రాలేదు. ఊరిలో ఉన్న బోర్లు పూర్తిగా ఎండిపోయాయి. వేసవి కాలం ప్రారంభ దశలోనే తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివరకి చేసేదేమీలేక ట్యాంకర్ల ద్వారా కొనుగోలు చేసుకుని దప్పిక తీర్చుకుంటున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్నానాలు చేస్తే నీళ్లు అయిపోతాయనే ఆందోళనచెందుతున్నారు. వేసవి మొదట్లో ఇలా ఉంటే ముందు ఎలా ఉంటదనే భయం ఉంది. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నవతెలంగాణ -చండూరు

మండలంలోని కస్తాల గ్రామంలో సుమారుగా, 200 మంది ఓటర్లు,700 కుటుంబాల వరకు జీవనం గడుపుతున్నారు. స్కీం బోర్లు ఎండిపోయాయి. గ్రామంలో ఉన్న మాధవరావు చెరువులో ఉన్న బోరును రిపేరింగ్ చేస్తే కొంత తాగునీరు సమస్య పరిష్కారమవుతాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. నిత్యం ఏదో ఒక్క పనికి పోతేనే పొట్ట పోసుకునే కుటుంబాలకు నీటి సమస్యతో పనులు మానేస్తున్నారు. ఇంటికి బంధువులు కూడా రావడం లేదని.. ఇంటికీ వస్తే నీటి సమస్యను ముందే చెబుతున్నామని గ్రామస్తులు పేర్కొంటున్నారు. చండూరులో మిషన్ భగీరథ పైపులైను పగిలి సుమారు వారం రోజులు కావస్తున్నా అధికారులు ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టకపోవడంతో దాదాపు కస్తాల గ్రామం అంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. తమకు దప్పిక తీర్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని మహిళలు చేతులెత్తి వేడు కుంటున్నారు.



నీటి కోసం ఇబ్బందులు పడుతున్నాం.
గురుజాల లక్ష్మమ్మ కస్తాల గ్రామం

తాగు నీరు కోసం, వాడుకోవడానికి నీటి కోసం ఇబ్బందులు పడుతున్నాం. మాకు బోరు వేయించాలి. ట్యాంకర్ ద్వారా నీళ్ళ, తాగునీరు సరఫరా చేయాలి. సమస్యకు పరిష్కారం చూపండి.



ట్యాంకర్ల ద్వారా నీళ్లు తెచ్చుకుంటున్నాం.
కట్ల ఇందిరమ్మ..కస్తాల గ్రామం

వాడుకునేందుకు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నాం. ట్యాంకర్ ద్వారా కొనుగోలు చేసుకుంటున్నాం. రోజుకు 800 రూపాయలు ఖర్చు అవుతుంది. మాకు అదనపు బోరు వేయించాలి. మిషన్ భగీరథ నీళ్ల రావడం లేదు. తాగడానికి నీళ్ల లేక ఇబ్బంది పడుతున్నాం. అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలి.



కస్తాలలో తాగునీరు సమస్యను పరిష్కరించాలి
సీపీఐ(ఎం) చండూరు మండల కార్యదర్శి
జెర్రిపోతుల ధనంజయ

కస్తాల గ్రామంలో తాగునీరు సమస్యను పరిష్కరించాలి . కస్తాల గ్రామంలో సీపీఐ(ఎం) పోరుబాటకార్యక్రమంలో భాగంగాప్రజా సమస్యలపైసర్వే నిర్వహించాం. నీల సమస్య తీవ్రంగా ఉంది. ఒక్క ట్యాంకర్‌కు 800 రూపాయల నుండి వెయ్యి రూపాయల వరకు ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసుకుంటున్నారు. చండూరులో మిషన్ భగీరథ పైపులైను పగిలి సుమారు వారం రోజులు కావస్తున్నా అధికారులు ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఒకపక్క గ్రామంలో తాగునీరు సమస్యతో అల్లాడుతుంటే మరోపక్క పొట్ట కొచ్చిన వరి పంటకు నీరు లేకపోవడంతో ట్యాంకర్ల ద్వారా తెప్పించుకొని పంటను కాపాడుకుంటున్నారు. ఈ గ్రామంలో ఉన్న మాధవరావు చెరువులో ఉన్న బోరును రిపేరింగ్ చేస్తే కొంత తాగునీరు సమస్య పరిష్కారం అవుతుంది.

ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని తొండలవాయి, నార్కట్ పల్లి పట్టణంలో గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇండ్లు,ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆపార్టీ చేపట్టిన ప్రజా పోరు బాటలో భాగంగా సర్వే చేయడం జరిగింది. గతంలో ప్రభుత్వం పంచిన ఇండ్ల స్థలాలలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని ఇండ్లు లేక,ఇండ్ల స్థలాలు లేక పేదలు గుడిసెలలో,కిరాయి ఇళ్లలో, ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలన్నారు.నార్కట్ పల్లి టౌన్ లో రోడ్డు అసంపూర్తిగా ఉండటం వల్ల వ్యాపారులు, చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు వెంటనే రోడ్డు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇదే సమస్య అనేక గ్రామాలలో ఈ విధంగానే గతంలో జరిగిందని సిపిఎం ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి తహసీల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న పార్టీ మండల కమిటీ సభ్యులు కుమ్మరి శంకర్, ఆమనగంటి ఐలయ్య, దండు రవి,బొల్లెద్దు సైదులు, రెడ్డిపల్లి రఘు, దండు నాగరాజు,లెనిన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏప్రిల్ నెల మొత్తం పూలే, అంబేద్కర్ జన జాతర

- కుల వివక్షపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు
- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ఏప్రిల్ నెల మొత్తం పూలే, అంబేద్కర్ జనజాతరలు



కార్యక్రమాలను నిర్వహించానున్నట్టు కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ నేటికీ గ్రామ సీమల్లో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని దీనిని సహించబోమని ఏప్రిల్ నెల ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనిపిలుపునిచ్చారు. సోమవారం నల్గొండ దొడ్డి కొమురయ్య హాల్ లో నిర్వహించిన కేవీపీఎస్ జిల్లా స్థాయి సమావేశానికి జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం,దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హోటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం ,రచ్చబండ మీద కూర్చోనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగుతున్నాయని చెప్పారు. పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు. వీటన్నిటిని పారదోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడంలేదన్నారు. ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు. అనంతరం సావిత్రి బాయిపూలే 129వ వర్ధంతి సభనిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రెమిడాల పర్శరాములు బొట్టు శివకుమార్,కోడి రెక్క రాధిక, గాదె నరసింహ ,కోడి రెక్క మల్లయ్య, బొల్లు రవీంద్ర కుమార్, దైద శ్రీను, వంటే పాక కృష్ణ,పెరిక విజయ్ కుమార్, జిల్లాకమిటి సభ్యులు శ్యామ్, డి నాగార్జున,దండు రవి,వెంకన్న,శైలజ, రాజకుమారి, శిరీష పాల్గొన్నారు.

ఎండిన వరిచేలకు రూ.30వేల నష్టపరిహారం చెల్లించాలి

- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం



నవతెలంగాణ-చండూరు

ఎండిన వరి చేలకు ఎకరానికి రూ.30వేల నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండల పరిధిలోనినేర్మట రెవిన్యూగ్రామ పరిధిలోరైతు సంఘం ఆధ్వర్యంలో ఎండిన వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈరగట్ల యాదయ్య కౌలుకి 15 ఎకరాల భూమికి రూ.లక్షా 30 వేలకు కౌలుకు తీసుకున్నాడని, ఇందులో రెండు ఎకరాల పొలంనాటు వేయగా ఎండిపోతయిందన్నారు. ఈరగట్ల శ్రీకాంత్, కడారి లింగస్వామి,వజ్జ నగేష్,ఈ రటి యాదయ్య లక్ష్మయ్య, వరికుప్పల వెంకన్న,ఈరటి రాములువీరి పంట పొలాలు కూడా పూర్తిగా ఎండిపోయాయని తెలిపారు. మిరపతోటలు కూడా ఎండిపోయాయన్నారు. వ్యవసాయ అధికారులు,రెవెన్యూ అధికారులుగ్రామాలను సందర్శించి పంటల వారీగా, రైతుల వారిగానష్టపరిహారం అంచనా వేసిఎకరానికి వరి పంట పొలాలకు రూ. 30 వేలు, మిర్చికి రూ.40 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోసిఐటియు జిల్లా నాయకులుజెర్రిపోతుల ధనంజయ,రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులుకొత్తపల్లి నరసింహ, ఈరటి వెంకటయ్య, ఈరగట్ల నరసింహ, ఈర గట్ల యాదయ్య, రాములమ్మ బొమ్మరగోని నరసింహ, బొమ్మర గొని యాదయ్య, నారపాక నరసింహ పాల్గొన్నారు.

పెండింగ్ రైతు రుణమాఫీ,రైతు భరోసా జమ చేయాలి

పెండింగ్‌లో ఉన్నరైతు రుణమాఫీ,రైతు భరోసారైతు ఖాతాలలోజమ చేయాలి అనిరైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుబండ శ్రీశైలం అన్నారు. సోమవారం మండల పరిధిలోని నేర్మట గ్రామంలోరైతు సంఘం నూతన మండల కమిటీ ఎన్నుకున్న సందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రైతాంగానికి పండించినపంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, పార్లమెంట్లో చట్టం చేయాలనిఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల నూతన అధ్యక్షునిగాకొత్తపల్లి నరసింహ, మండల కార్యదర్శిగా ఈరటి వెంకటయ్య, మరోఐదుగురుతోనూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోసిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ,ఈరటి వెంకటయ్య,ఈరగట్ల యాదయ్య, నరసింహ, రాములమ్మ యాదయ్య,నరసింహ, నారపాక నరసింహ పాల్గొన్నారు.

శంకర్‌నాయక్‌ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల హర్షం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్‌ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడం హర్షణీయమని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్ అన్నారు. సోమవారం ఆయన పట్టణంలోని జ్యోతిరావుపూలే భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ శంకర్ నాయక్ ఎంతో కాలంగా కాంగ్రెస్‌కి కృషి చేస్తూ గ్రామస్థాయి, మండల స్థాయి, పట్టణస్థాయి, జిల్లాస్థాయి. రాజకీయాల్లో తన ముద్ర ఏర్పాటు చేసుకుని కార్యకర్తలకు పార్టీకి అండగా ఉంటూ పార్టీ అభ్యున్నతకు ఎంతగానో కృషిచేసిన వ్యక్తికి నేడు ఎమ్మెల్సీగా పార్టీ అధిష్టానం అవకాశం ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకుడు తిరుమలగిరి అశోక్, అంజి గౌడ్, సత్యం, నాయిని భాస్కర్, శేఖర్ గౌడ్, శ్రీను, బాలు. తదితరులు పాల్గొన్నారు.

పలువురు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని ఏడవ వార్డు చెందిన సూరారపు అంజయ్య ఆరోగ్యంతో మృతి చెందారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూల మాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.



అదేవిధంగా ఏడవ వార్డుకు చెందిన వేముల యాదయ్య, 20వ వార్డుకు చెందిన బొప్పని లింగయ్య, ఆకుల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నందికొండ 9వ వార్డులో సీసీ రోడ్లు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పరిధిలో 9వ వార్డులో బీసీ కాలనీలో సీసీ రోడ్లు వేయడంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు . స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి కృషితో ఎస్ టి ఎస్ సి సబ్ ప్లాన్ నిధులతో తమ నివాసాల వద్ద సీసీరోడ్లు వేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. సబ్ ప్లాన్ నిధులలో 26 లక్షల రూపాయల వ్యయంతో 500 మీటర్ల మేర సిసి రోడ్లు వేయనున్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో వేముల శ్రీకాంత్, బత్తుల నాగరాజు, తమ్మిశెట్టి విజయకాంత్, ముష్టిపల్లి పున్నమ్మ ,మసీదు రాము, బత్తుల కృష్ణ ,తమ్మిశెట్టి మోహన్, బండారు శ్రీనివాస్ ,వేముల నాగఫణీంద్ర ,నాగేష్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గోల్డ్ కప్ విజేతలకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ది తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల రోజుల నుండి జరుగుతున్న నల్గొండ జిల్లా స్థాయి టి-20 లీగ్ కమ్ నాకౌట్ పోటీలు ముగిశాయని అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కంచర్ల శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. సోమవారం కంచర్ల సంజీవ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, ప్రబాత్ శర్మ లు ముఖ్య అతిథులుగా హజరై విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో కోచ్ లు కావలి వెంకన్న, రాజు నిర్వాహకులు నరేందర్, శ్రీకాంత్, నాయుడు, ఫ్రైజ్, శివకుమార్, శ్రవణ్, మణి కంఠ,ధీరజ్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో... మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసం

- ఒకరు అరెస్ట్‌కారు, ఐ ఫోన్లు,8 స్కూటర్లు, 7 వాషింగ్ మిషన్లు,11 టీవీ లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ రాజశేఖర్ రాజు

నవతెలంగాణ-మిర్యాలగూడ

సభ్యులను చేర్పిస్తే వారి కమిషన్ ఇస్తామని ఆశ చూపి మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో మోసం చేసిన ఘటన మిర్యాలగూడలో వెలుగు చూసింది. సోమవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో డీఎస్పీ రాజశేఖర్ రాజు వెల్లడించారు. వరంగల్ జిల్లా హనుమకొండ పట్టణం ఎక్సైజ్ కాలనీ చెందిన మోటపోతుల వెంకటేష్ ఎనిమిది నెలల క్రితం మెటీరియల్ ఎంపైర్ ఎల్ఎల్పి కంపెనీ స్థాపించి రిజిస్ట్రేషన్ చేసి మ్యాగ్నెటిక్ తెరపి ప్రొడక్ట్స్ అమ్ముతూ మల్టీ లేవల్ మార్కెటింగ్ ప్రారంభించారు. 9945, 16500 రెండు స్లాబులు నిర్ణయించి అలా చెల్లించిన వారికి ఆ స్లాబ్ ప్రకారం వస్తువులు ఇవ్వడంతో పాటు ఒక ఐడి క్రియేట్ చేసి అలా ఒక్కొక్కరు ఇద్దరు చొప్పున కంపెనీలో జాయిన్ చేయిస్తే ప్రతి ఐడీకి 1200, 2400 చొప్పున పారితోషికం ఇస్తామని నమ్మబలికి మిర్యాలగూడ సూర్యాపేట వరంగల్ లో సుమారు 600 మంది నిరుద్యోగులను చేర్పించి మోసంచేశాడు. భారీ కమిషన్ తో పాటు విలువైన వస్తువులు పారితోషకంగా ఇస్తామని నమ్మబలికి మోసం చేశాడని మిర్యాలగూడ చెందిన బొంగరాల సంజీవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. ఈ మేరకు నిందితుడైన మోటాపోతుల వెంకటేష్ ను అరెస్ట్



చేశారు. అతని వద్ద 8.40 లక్షల విలువ చేసే 11 టీవీలు, ఏడు వాషింగ్ మెషిన్లు, 8 స్కూటర్లు, ఐఫోన్, ఒక కారును స్వాధీన పరుచుకున్నారు. ఈ కంపెనీకి ఎంత ఇంకెవరైనా మోసపోయినట్లయితే పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. కేసును ఛేదించిన సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సీఐ పి.నాగార్జున, ఎస్సై సైదిరెడ్డి, బి. శ్రీనివాస్ కానిస్టేబుల్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు

ప్రణయ్ నిందితులకు సరైన శిక్ష

- ప్రణయ్ తండ్రి బాలస్వామి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రణయ్‌ను అతికిరాతంగా చంపిన నిందితులకు సరైన శిక్ష పడిందని ప్రణయ్ తండ్రి పేరుమళ్ల బాలస్వామి అన్నారు. సోమవారం ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రణయ్ హత్య కేసులో ప్రధాన నిందితులకు సరైన శిక్ష పడిందని జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు సంతృప్తికరంగా ఉందని చెప్పారు. తన కొడుకు కులాంతర వివాహం చేసుకున్నాడని అతి దారుణంగా హత్య చేశారని నా కొడుకుని చంపిన నిందితులు ఏం సాధించారని ప్రశ్నించారు. శిక్ష పడిన నిందితుల కుటుంబాలు కూడా ఎంతో బాధ పడుతున్నాయని, ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా ఉండాలన్నారు. ప్రణయ్ హత్య తర్వాత రాష్ట్రంలో అనేక పరువు హత్యలు జరిగాయని వారందరికీ జిల్లా కోర్టు తీర్పు కనువిప్పు కలగాలని కోరారు. న్యాయం గెలిచిందని చెప్పారు. అంతకుముందు తీర్పు వెలువడిన తర్వాత జిల్లా కోర్టు నుండి నేరుగా ప్రణయ్ సమాధి వద్దకు వెళ్లి పూలమాలు వేసి నివాళులు అర్పించి కన్నీటి పర్యంతమయ్యారు.



డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులకు పట్టాలు వెంటనే ఇవ్వాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్గొండ పట్టణంలోని 552 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించి లాటరీ ద్వారా ఎంపికైన వారికి ఇంటి పట్టాలు ఇచ్చి స్వాధీన పరచాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం,జిల్లా కమిటి సభ్యులు యం డి సలీం, డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య భవన్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఇండ్ల పట్టాలు ఇచ్చేంతవరకు కదిలేది లేదని సాయంత్రం వరకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 లో అప్పటి ప్రభుత్వం నల్గొండ పట్టణం ఇండ్లు లేని పేదల కోసం 552 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం ప్రారంభించింది 2023 జూలైలో నల్గొండ పట్టణంలో ఇల్లు లేని పేదలందరూ దరఖాస్తు చేయగా విచారణ చేసి అర్హులను ఎంపిక చేసిందన్నారు. వార్డుల వారీగా అధికారులు ప్రజాప్రతినిధుల సమక్షంలో వీడియో రికార్డ్ చేస్తూ అర్హులందరినీ లాటరీ పద్ధతిలో 552 లబ్దిదారులను గుర్తించింది. కానీ వారికి ఇప్పటివరకు స్వాధీనపరచలేదని ఆరోపించారు.జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల దగ్గర మౌలిక సదుపాయాల కల్పించి లాటరీ ద్వారా ఎంపికైన లబ్దిదారులకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చి స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు.

తహసీల్దార్ హామీతో ధర్నా తాత్కాలిక విరమణ

ఉదయం నుండి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారుల వద్దకు తహసీల్దార్ శ్రీనివాస్‌లి వచ్చి ఆర్డిఓ జిల్లా కలెక్టర్లతో మాట్లాడి 15వ తేదీ వరకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇస్తామని హామీ ఇచ్చారు. తాసిల్దార్ హామీతో తాత్కాలికంగా ధర్నా విలపించారు. తాసిల్దార్ ఇచ్చిన హామీ ప్రకారం 15వ తేదీ వరకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వని ఎడల తర్వాత జరిగే పోరాటానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని లిసిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్యలి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు సాధన పోరాటం కన్వీనర్ అవుట రవీందర్, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ కుంభం కృష్ణారెడ్డి దండెంపల్లి సరోజ కోట్ల అశోక్ రెడ్డి గాదే నరసింహ ఊటుకూరు మధుసూదన్ రెడ్డి పాక లింగయ్య భూతం అరుణ గుండాల నరేష్ సలివాజు సైదాచారి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులు ప్రశాంతి విశాలాక్షి విజయలక్ష్మి గంజి రాజేష్ ఇలియాస్ సుల్తాన్ శ్రీను గణేష్ జహంగీర్ కళాకారుడు గోపి తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలే స్ఫూర్తితో.. మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

సావిత్రిబాయిపూలే స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాలోన్లూ ముందుండాలని ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి అన్నారు. ఐద్వా, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం నల్గొండ పట్టణంలో సావిత్రిబాయి వర్ధంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు కాలినడక నుండి ఇప్పుడు విమానం నడిపే వరకు మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారు. మహిళలు ప్రస్తుతం ఎక్కడ రాజీ పడకుండా మన లక్ష్యం వైపు సాగుతూనే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ పట్టణ కార్యదర్శి గుండాల నరేష్ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కన్వీనర్ దెండం పెళ్లి సరోజ, ఉమా మహేశ్వరి,మమత పాల్గొన్నారు.

మహిళ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ..

నల్గొండ జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయ పార్క్ దగ్గర సావిత్రిబాయిపూలే చిత్రపటానికి మహిళ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు సింగం లక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ , యువజన సంఘం అధ్యక్షులు మున్నాస ప్రసన్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు ,విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరేళ్ల విజయకుమార్ ,జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్, అధికార ప్రతినిధి పుట్ట వెంకన్న గౌడ్ ,యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్, యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్ ,విద్యావంతుల యాదవ యాదవ కుల విద్యావంతుల వెంకన్న యాదవ్ ,కంచన పెళ్లి క్రాంతి పలనాటి మోహన్, తదితరులు పాల్గొన్నారు

మిర్యాలగూడ రూరల్ : భారతదేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయిపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్క రూ కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం సావిత్రిబాయిపూలే 128వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహంలో ఆయన సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరికుంట్ల సుధాకర్, విజయ, లావణ్య, మాధురి, మనీషా, శివాని, శ్రీవిద్య, దుర్గా శ్రీచందన, స్వాతి, ఇందు, విజయ, వైష్ణవి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : మహిళా విద్యా రంగంలో అగ్రగామి అయిన సావిత్రిబాయిపూలే వర్ధంతి సందర్భంగా హాలియా మార్కెట్ వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి ఆమెకు నివాళులు అర్పించారు.. ఆమె వారసత్వం మన హృదయాల్లో సజీవంగా ఉందని కొనియాడారు.

హాలియా : భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు,సంఘ సంస్కర్త.సావిత్రీబాయి పూలే 128వ వర్ధంతి కార్యక్రమాన్ని అనుముల మండలంలోని నాయుడుపాలెం గ్రామం లో పి ఆర్ టి యుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సావిత్రీబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో విశ్రాంత ఏ ఎస్ ఐ యడవెల్లి సోమశంకర్,రమావత్ చెన్నా నాయక్,బిచ్చా నాయక్,జాంపా, మహిళా నాయకులు రమావత్ చాందీ,బాణావత్రాజీ,భారతీ,లలిత,వల్లీ,బూబీ,బిచ్చీ,డేబారాజీ, లక్ష్మీ పార్వతీ, సోనీ,గాడీ,జీజాబాయి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
మంగళవారం | మార్చి 11, 2025 | www.navatelangana.com

జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన కే నరసింహ ఐపీఎస్ సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, కేసుల దర్యాప్తు, కేసుల్లో నేరస్తులకు శిక్ష అమలు, అక్రమ రవాణా నిరోధం, అసాంఘిక కార్యకలాపాల నిర్మూల, పోలీసు సేవలు మొదలగు అంశాలపై చర్చించారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-చింతలపాలెం

మండల పరిధిలోని శోభనాద్రిగూడెం గ్రామంలో మంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో రూ.5 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధుల తోటి గ్రామంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని కాంగ్రెసు మండల అధ్యక్షులునరాల కొండారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మండల పరిధిలోని గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, ఇంకా ముందు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, చిలకల శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ దేశినేని హైమావతి రామారావు, మేడిశెట్టి నరసింహారావు, అమర వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ తోట అంజయ్య, నక్కగూడెం గ్రామశాఖ శంకరాచారి, ప్రభాకర్‌రెడ్డి, బండి నాగేశ్వరరావు, షేక్ మహబూబ్ జానీ, సూరంశెట్టి హనుమంతరావు, కన్నా హనుమంతరావు, దేశినేని అప్పారావు, పి.శ్రీను, నేరెళ్ల వెంకయ్య గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యమిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అధికారులకు సూచించారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమానికి 73 ఫిర్యాదులు అందజేశారు .జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ పి రాంబాబుకు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా ట్రాన్స్ఫర్ట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తీవ్రమైన వడదెబ్బకు ప్రజల గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆరోగ్యశాఖ సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాలలో కూలీలకు షేడ్ నేట్స్ ఏర్పాటు చేయాలని, తాగునీటి సౌకర్యం , ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అన్ని పాఠశాలలో హాస్టల్స్ లో(ఫ్యాన్) గాలి పంకా లు వాడుకోనెలా సిద్ధం చేయాలన్నారు మహిళా ఉద్యోగులు క్యాప్స్ ,గొడుగులు తప్పక వాడాలన్నారు.అనంతరం వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆరోగ్యం పై వేడి ప్రమాదం వేడి సంబంధిత అనారోగ్యాలు గోడ పత్రికలను ,పాంప్లెట్లను ఆవిష్కరించారు. తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా శాఖ సభ్యులు తల్లిదండ్రుల వయోధికుల పోషణ,సంక్షేమ చట్టం 2007 నియమావళి2011 తెలిపే గోడపత్రికలను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వివి అప్పారావు, డీఎఫ్ సతీష్ కుమార్, సి పి ఓ ఎల్ కిషన్, డిఎంహెచ్వో కోటాచలం, డిఈఓ అశోక్ ,డిటిడిఓ శంకర్, ఎస్సీ అభివృద్ధి అధికారి లత, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మైనార్టీ అధికారి జగదీశ్ రెడ్డి, పిడి ఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్ ,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం నాయక్, డిఎస్ఓ రాజేశ్వరరావు, డిసిఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, మెప్మా పీడీ రేణుక జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) పోరుబాట

- ప్రజల సమస్యలు పట్టించుకోని పాలకులు మల్లు నాగార్జున్‌రెడ్డి



నవతెలంగాణ-మద్దిరాల

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలు పట్టించుకోవడంలేదని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గోరంట్లలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ...గ్రామంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగిందనీ గ్రామంలో సుమారు 80 మంది దళితులకు 20 ఏండ్ల క్రితం 303 సర్వే నెంబర్లో 80 గజాల చొప్పున ఇండ్ల స్థలాలు కేటాయించడం జరిగిందన్నారు. ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చి పొజిషన్ చూపలేదన్నారు. దళితులు వారికి ఇచ్చిన స్థలాల్లో ఇండ్లు నిర్మించుకోవడానికి వెళితే రెవెన్యూ అధికారులు అడ్డుకోవడం తగదన్నారు. వెంటనే ఆ ఇండ్ల స్థలాలను పట్టాలిచ్చిన ప్రతి ఒక్కరికి చెందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2021సంవత్సరంలో 3ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు ఒక రూ.కోటి 51 లక్షలతో 32 మందికి డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టిందని అన్నారు. ఆ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో పురోగతి లేదని బేస్మెట్ వరకు నిర్మాణం చేసి పిల్లర్ల కోసం ఇనుప సువ్వ లను ఏర్పాటు చేసి వదిలేసారని అన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత అయినా పేదలకు ఇండ్లు వస్తాయనుకుంటే ఈ ప్రభుత్వం లో కూడా మాటలకే పరిమితమైందని అన్నారు. అధికారంలోకి రావడం కోసం హామీలు ఇవ్వడం వచ్చాక ఇచ్చిన హామీలను విస్మరించడం ప్రతి ప్రభుత్వానికి అలవాటుగా మారిందని అన్నారు. ఎన్నికల సందర్భంలో ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకునేటప్పుడు ఉన్నంత శ్రద్ధ పనులు చేయడంలో లేదని విమర్శించారు. వేసవి కాలం వస్తుండడంతో గ్రామాలలో త్రాగునీరుపై శ్రద్ధ పెట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఇంకా అనేకమంది పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతాంగానికి నేటికీ సక్రమంగా రుణమాఫీ కాకరైతు భరోసా రాక,సన్నధాన్యానికి బోనస్ ఇవ్వక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కారానికై పోరుబాట కార్యక్రమంలో ప్రజలు పాల్గొని తమ సమస్యలు బాధలను పంచుకుంటున్నారని తెలిపారు. వెంటనే అధికారులు స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని లేనియెడల ప్రజలందరిని సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోలోజు సైదులు, మండల కమిటీ సభ్యులు దీకొండ ఉపేందర్, దీకొండ రంగయ్య, గ్రామ శాఖ కార్యదర్శి కన్నె వీరన్న, సభ్యులు గంధసిరి ఎల్లయ్య, దూదిగామ మల్సూరు గంధసిరి ఎంకన్న, దీకొండ సోమయ్య, దీకొండ వెంకన్న, మెరుగు దేవయ్య, సత్తారి రాములు, రాసమల్ల ఆశాలు, రాసమల్ల శ్రీను, పులుసు లింగయ్య, తాళ్లపల్లి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలు, పౌరుల రక్షణ ముఖ్యవిధి

- అక్రమ వ్యాపారాలు, అసాంఘిక చర్యలకు పాల్పడే వారి పట్ల ఉపేక్షించేది లేదు
- మహిళలను, పిల్లలను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు
- 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీసు సేవలు అందిస్తాం : ఎస్పీ కె.నరసింహ



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో శాంతి భద్రత పరిరక్షణ పౌరుల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తామని జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహ చెప్పారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న అనంతరం సోమవారం స్థానిక యస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, పౌరుల రక్షణ కు అధిక ప్రాధాన్యమిస్తూ జిల్లా పోలీస్ శాఖ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి విలువైన పోలీస్ సేవలు వేగంగా అందిస్తామని అన్నారు. మహిళల పట్ల, పిల్లల పట్ల వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మహిళల పిల్లల ఫిర్యాదులకు సంబంధించి అత్యంత వేగంగా పనిచేస్తామని తెలిపారు. ఈవ్ టీజింగ్ చేసే వారిని గుర్తించి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తామని అన్నారు. వ్యవస్థీకృత నేరాలు అదుపులో ఉన్నాయని ఇలాంటి నేరాలు జరగకుండా దృష్టి సారిస్తామని తెలిపారు. అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి తరచుగా ఇలాంటి నేరాలు చేసే వారిపై పిడి యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. పిడిఎస్ రైస్ అక్రమ మార్గంలో అమ్మకాలు చేస్తే చర్యలు తప్పవు అన్నారు. గంజాయి రవాణా, వినియోగం ఇసుక అక్రమ రవాణా, పేకాట లాంటి వాటిపై కఠినంగా వ్యవహరించి అదుపు చేస్తామని పేర్కొన్నారు. చదువుకున్నవారే ఎక్కువగా సైబర్ మోసాల బారిన పడి ఆర్థికంగా నష్టపోతున్నారని, సైబర్ మోసాల పై ప్రణాళికతో పని చేస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. డయల్ 100 కాల్స్ పై నిత్యం పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. చైన్ సిస్టమ్(మల్టీ లెవెల్ మార్కెటింగ్) వ్యాపారం మోసపూరితమైనదని, ఇలాంటి వ్యాపారం చేసే వారిపై సమాచారం ఇవ్వాలని, బాధితులు పిర్యాదు చేయాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్దన్ రెడ్డి, డిఎస్పీలు రవి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసరావు, మట్టయ్య, నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, సీఐలు రాజశేఖర్, వీర రాఘవులు, రఘువీర్ రెడ్డి, చరమందరాజు, రామకృష్ణారెడ్డి, రజిత రెడ్డి, రాము, ఆర్ఐ నారాయణ రాజు, నరసింహ, ఎస్సై లు, ఆర్ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి : ఎస్పీ

బాధితులు ఇచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి ఫిర్యాదుదారులకు భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. జిల్లా పోలీసులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిబ్బంది జిల్లాల్లో శాంతిభద్రతల రక్షణకు, పౌరుల రక్షణకు, బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై సత్వరం స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా భరోసా కల్పించాలని చెప్పారు. అక్రమ రవాణాను ఉపేక్షించేది లేదని, అక్రమ రవాణా పై ముందస్తుగా సమాచారం సేకరించి సంబంధించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డీఎస్పీలు, సీఐ లు పోలీసు విధులు, కేసుల దర్యాప్తు, కేసుల నమోదు, స్టేషన్ నిర్వహణ పై క్షేత్ర స్థాయిలో నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు.

సూర్యాపేట ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కె.నరసింహ

సూర్యాపేట నూతన ఎస్పీ గా కొత్తపల్లి నరసింహ సోమవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు సూర్యాపేట జిల్లా ఎస్పీగా పనిచేసే డీఐజీ ప్రమోషన్ పై వరంగల్ పోలీస్ కమిషనర్‌గా వెళుతున్న సన్ ప్రీత్ సింగ్ నూతన ఎస్పీ నరసింహకు ఎస్పీగా బాధ్యతలు అప్పజెప్పారు. జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ నాగేశ్వరరావు, ఏ ఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డిల ఆధ్వర్యంలో స్వాగతం తెలిపారు. సూర్యాపేట జిల్లా ఎస్పి గా నరసింహకి బాధ్యతలు ఇచ్చి సన్ ప్రీత్ సింగ్ శుభాకాంక్షలు తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్పీకి అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్దన్ రెడ్డి, డి.ఎస్.పి లు రవి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసరావు మట్టయ్య, నరసింహ చారి, ఏవో మంజు భార్గవి, సీఐ లు, ఎస్సైలు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం తెలిపి శుభాకాంక్షలు తెలియజేశారు.

దామన్న సమక్షంలో చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించిన వేణారెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

తన రాజకీయ గురువు మాజీమంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సమక్షంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా కొప్పుల వేణారెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు. సోమవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని దామన్న నివాసంలో ఫైల్ పై ఆయన తొలి సంతకం చేశారు.ఈ సందర్భంగా దామన్నతో పాటు ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్‌రెడ్డి లు వేణారెడ్డి కి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వేణారెడ్డి మాట్లాడుతూ దామన్న సూచనలతో మార్కెట్ ను అభివృద్ధి చేస్తానని చెప్పారు. అదేవిధంగా రైతుల పక్షపాతిగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించి ధాన్యానికి మద్దతు ధర వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, మాజీమంత్రి జానారెడ్డి లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. పదవికి వన్నె తెచ్చే విధంగా పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్



నవతెలంగాణ-మునగాల

సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన 2007 చట్టం పోస్టర్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆవిష్క రించినట్లు సంఘం జిల్లా అధ్యక్షులు ఆరె రామ కృష్ణా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ వయోవృద్ధులకు పోష ణ మరియు సంక్షేమ చట్టం 2007, నియమావళి 2011 లోని ముఖ్యంశాలు అవగాహన కల్పిం చుట కొరకు గోడ పత్రిక ను ము ద్రించినట్లు చెప్పారు. ఈ పోస్టర్‌ను ప్రతి గ్రామ పంచాయతీ కార్యా లయం,ప్రతి పోలీస్ స్టేషన్, ఎంపీ డీవో,ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్, ఎస్పీ ఆఫీసుల వద్ద అంటించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్ర మంలో జిల్లా సంక్షేమ అధికారి కం దిబండ నరసింహారావు టాస్కా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆరె రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల విద్యాసాగర్, రాష్ట్ర కార్యదర్శి ముస్కుల గోవిందరెడ్డి, కోశాధికారి బ్రాహ్మణపల్లి బ్రహ్మ య్య, కాకి మల్లారెడ్డి, కొండ్లె రం గయ్య,మాధగోని లక్ష్మయ్య, కొ క్కుల మోహన్ రావు పాల్గొన్నా రు.

ప్రణయ్ హత్య కేసు తీర్పు కులదురహంకారులకు చెంపపెట్టు

- ప్రణయ్ కుటుంబానికి రక్షణ కల్పించాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు



నవతెలంగాణ-సూర్యాపేట

మిర్యాలగూడలో కుల దురహంకార హత్యకు బలైన పెరుమాళ్ళ ప్రణయ్ హత్య కేసు తీర్పు కుల దురహంకారులకు చెంపపెట్టు లాంటిదని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్‌బాబు అన్నారు. కేవీపీకెవిపిఎస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎంవిఎన్ భవన్‌లో కేవీపీఎస్ కార్యదర్శి కోట గోపి అధ్యక్షతన జరిగిన ప్రణయ్ తీర్పు పై చర్చ గోష్టి లో ఆయన మాట్లాడారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో 2018లో వైశ్య కులానికి సంబంధించిన అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే పేరిట పెరుమాండ్ల ప్రణయ్ అనే దళిత యువకుడిని అత్యంత కిరాతకంగా కోటి రూపాయలు ఇచ్చి హత్య గావింపజేశారని అన్నారు. ఈ కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న మారుతిరావు 2020లో ఆత్మహత్య చేసుకున్నాడని మిగిలిన ఏడుగురు నిందితులలో ఏ 2 శర్మకు ఉరిశిక్షతో పాటు మరో ఆరుగురికి జీవిత ఖైదు విధించి ఇచ్చిన తీర్పును కేవీపీఎస్ సంపూర్ణంగా స్వాగతిస్తుందన్నారు. కోర్టులపై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా ప్రణయ్ తీర్పు ఉందన్నారు. ఈ తీర్పు తర్వాత ప్రణయ్ కుటుంబానికి అమృత బాలస్వామికి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని కోరారు. రాష్ట్రంలో 128 కుల దురహంకార హత్యలు జరిగాయన్నారు. అనంతరం సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఆయన పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సమావేశంలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమళ్ళ హస్సన్, సీనియర్ జర్నలిస్ట్ బంటు కృష్ణ, కందుకూరి యాదగిరి, ప్రముఖ కార్టూనిస్ట్ మణిబాబు, శీరాంషెట్టి ఆనంద్, పి.ఎన్. యం జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, టిపిటిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జె.నరసింహారావు, నవతెలంగాణ డివిజన్ ఎడివిటి ఇన్చార్జి వెంకట్ రెడ్డి, నాగయ్య మాల మహానాడు జిల్లా నాయకులు దేవయ్య, రామలక్ష్మీ నరసయ్య, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు టేకుల సుధాకర్, ప్రజా నాట్య మండల జిల్లా నాయకులు నందిపాటి సతీష్ పాల్గొన్నారు.

మా అడ్డా మాకు కావాలంటూ ఆటో డ్రైవర్ల ఆందోళన



నవతెలంగాణ-సూర్యాపేట

గత కొన్నేళ్ళుగా స్థానిక కొత్తబస్టాండ్లో ఆటో డ్రైవర్లకు కేటాయించిన అడ్డాలో ఆర్టీసీ డిపో మేనేజర్ ఆటోలు పెట్టనీయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇదేమని అడిగితే బస్టాండ్లో అడ్డా లేదంటున్నారని బీఆర్టియు ఆటో యూనియన్ అధ్యక్షులు షేక్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక బస్టాండ్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆర్ఎం సహా ఉన్నతాస్థాయి అధికారులకు తాము విన్నవించుకొని కొత్తబస్టాండ్లో లోకల్ ఆటోలకు అడ్డా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. నాటి నుంచి బస్టాండ్లో చివరన ఒక లైన్ ఏర్పాటు చేసుకొని ఆ లైన్లో ఆటోలను పెట్టుకొని ప్రశాంతంగా కిరాయిలు నడుపుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామన్నారు. ఇటీవల డిపో మేనేజర్ ఆర్టీసీ ఆవరణలో సీసీ వేస్తున్నామని చెప్పి ఓ రెండు నెలల పాటు అడ్డాను తొలగించాలని చెప్పడంతో తాము సహకరించామని పేర్కొన్నారు. ప్రస్తుతం అడ్డా అడిగితే మీకు అడ్డా లేదు బస్టాండ్లోకి రావద్దంటున్నాడని విమర్శించారు. ఈ అడ్డాపై ఆధారపడి 70 మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. అధికారులు జోక్యం చేసుకొని ఎప్పటి మాదిరిగానే ఆటోలు పెట్టుకునేందుకు అడ్డాను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్టియు ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు తండు శ్రీనివాస్, గౌరవ సలహాదారు ఎం.డి. అహ్మద్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఉపాధ్యక్షులు బొమ్మగాని క్రిష్ణ, మౌలానా, నజీర్, మధు, మునీర్, పాషా తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్పీ నరసింహకు సీఐ శుభాకాంక్షలు



నవతెలంగాణ-హుజూర్‌నగర్

సూర్యాపేట జిల్లా నూతన ఎస్పీగా నరసింహ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హుజూర్‌నగర్ సీఐ జి చరమందరాజు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

'కష్టంతో కాదు ఇష్టంతో చదవాలి'

నవతెలంగాణ-గరిడేపల్లి



విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకొని పాఠశాలకు మంచి పేరు తేవాలని వెలిదండ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాశెట్టి నరసింహారావు, యూత్ నాయకులు చనగాని వెంకన్నగౌడ్ అన్నారు. మండలంలోని వెలిదండ గ్రామంలో జెడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వెలిదండ కాంగ్రెస్ యూత్ ఆధ్వర్యంలో 10వ తరగతి పరీక్ష సామాగ్రి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 21న జరిగే పరీక్షలకి విద్యార్థులు సిద్ధంగా ఉండాలని, ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సాధనం విద్య అని విద్య ద్వారానే అన్ని రకాల కలలకు సహకారం చేసుకోవచ్చనని ప్రతి విద్యార్థి ఇష్టంతో చదువుకొని భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో చనగాని జగన్, ములకలపల్లి నాగరాజు, బెల్లంకొండ రఘు, కందుల వినోద్, చనగాని సతీష్, ఆదూరి కార్తీక్, దూదిపాల గోపి, గుండు గోపి, మామిడి రాకేష్ పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

నవతెలంగాణ-కోదాడటౌన్

నడిగూడెం మండలం వేణుగోపాలపురం గ్రామంలో ప్రజాసమస్యలపై సీపీఐ(ఎం) పోరుబాట సర్వే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించిన పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, రేషన్ కార్డు ఇతర సంక్షేమ పథకాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సర్వేలో మండల కమిటీ సభ్యులు రేఖ తీరుపయ్య, శాఖ కార్యదర్శి సంపత్ పిచ్చయ్య, కందుల సంజీవరావు, సంపత్ గోపాల్, దామల్ల వెంకటమ్మ, సంపత్ వెంకయ్య పుల్లయ్య గోపి పాల్గొన్నారు.

వేసవి కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- హెచ్ ఈ ఓ రవికుమార్



నవతెలంగాణ-తుంగతుర్తి

వేసవిలో కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎండబారిన పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ఈఓకె రవికుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని, వెలుగుపల్లి సబ్ సెంటర్ పరిధిలోగల గ్రామాలలో తిరుగుతూ వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ డిపో హెూల్డర్ ఏర్పాటు చేసి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని,ఆరోగ్య సిబ్బందిని కోరారు.ఆశ కార్యకర్తలు ప్రతి గర్భిణీ స్త్రీలను ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించి కాన్పు అయ్యే విధంగా చూడాలని ప్రభుత్వం ద్వారా అందే పథకాల గురించి ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్ హెచ్పి , డాక్టర్ విజయ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమన్న ,అరోగ్య సిబ్బంది ఏఎన్ఎం ఆఫ్రిన్ ,ఆశ కార్యకర్తలు పాల్గన్నారు.

అధ్వానంగా డ్రైయినేజీ వ్యవస్థ

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు



నవతెలంగాణ-కోదాడటౌన్

డ్రెయినేజీ మంచినీటి సమస్యతో రాజీవ్ నగర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు విమర్శించారు. సోమవారం స్థానిక కోదాడ పట్టణంలోని రాజీవ్ నగర్‌లో సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ రాజీవ్ నగర్ ఇతర ప్రాంతాల్లో సరైన డ్రైనేజీ లేక మురుగునీరు ఇళ్లల్లోకి ప్రవేశిస్తుందని దాని ఫలితంగా ప్రజలకు తీవ్రమైన రోగాలతో విష జ్వరాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సర్వేలో వెల్లడైందని ఆయన తెలిపారు. వేసవి సమీపించటంతో మంచినీరు కొరత తీవ్రంగా ఉందని వార్డులో కనీసం మంచినీటి సమస్యను పరిష్కరించటంలో పాలకవర్గం పూర్తిగా విఫలమైందని ఇండ్ల మధ్యలో పెంట కుప్పలు పోసి దుర్వాసన వస్తున్న స్థానిక మున్సిపల్ అధికారులకు విన్నవించిన ఫలితం లేదని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వానికి ప్రజలు వ్యక్తిగతంగా ఇందిరమ్మ గృహాలు, గృహ జ్యోతి, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు పెట్టుకున్న కనీసం పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. సమస్యల సాధన కోసం సీపీఐ(ఎం) పోరుబాటలో ప్రజలందరూ పాల్గొనాలని కోరారు. ఈ యొక్క సర్వేలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు. సీపీఐ(ఎం) పట్టణ నాయకులు వి. నారాయణ దాసరి శ్రీను. నక్క గోపి. నరదాస్ శ్రీనివాస్ నన్నూరి లక్ష్మీనరసిమ్మ. కోటమ్మ జయమ్మ బాబ్జి కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎండిన వరి చేను... ఆత్మహత్యే శరణ్యమంటున్న రైతు



నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని చింతల కుంట తండాకి చెందిన సోడ శ్రీను అనే రైతు తను సాగు చేసిన వరి చేను ఎండిపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు ఎకరాలలో వరి సాగు చేసుకోగా వార బంధ పద్ధతిలో గోదావరి జలాలు ఎస్ఆర్ఎస్పీ కాలువల ద్వారా పూర్తి స్థాయిలో నీరు అందక రెండు ఎకరాలు ఎండిపోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి బోర్లు వేసినా కూడా ఫలితం లేకుండా పోయింది అని ఎస్సారెస్పీ కాలువ వస్తుందని రెండు ఎకరాలు వరి పంట సాగు కోసం దాదాపు రూ.80 వేల అప్పు తెచ్చి సాగు చేసామని తెలిపారు. ఎండిన వరి పంట చేనును చూసి రైతు శ్రీను గుండెలు పగిలేలాగా ఏడవసాగారు. మేము పేద రైతు అని, అప్పు తెచ్చి వరి సాగు చేసామని వరి చేను ఎండిపోవడంతో మాకు ఆత్మహత్య శరణ్యం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు,ప్రభుత్వం స్పందించి మాకు నష్టపరిహారం చెల్లించాలని రైతు సోడా శ్రీను ప్రభుత్వాన్ని కోరారు.

డ్రగ్స్ నివారణ ప్రతి ఒక్కరీ బాధ్యత

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్



మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరు డ్రగ్స్ గంజాయి నీ నివారణ చేయాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని ఎంపిఓ బి. రాజేష్ తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్ లీడర్ పల్లెల లక్ష్మణ్ లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామం లో తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కళా జాత ప్రదర్శన అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డ్రగ్స్ గంజాయి నివారణ పై చర్యలు చేపడుతుందని తెలిపారు. చిన్న వయస్సు పిల్లలు విద్యకు దూరం మై మత్తుకు అలవాటు పడి వారి అమూల్యమైన జీవితాలను చింద్రం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు గంట బిక్ష పతి ,పల్లెల రాము, వేముల శ్రవణ్, కుందమల్ల నాగలక్ష్మి, వంటే పాక ప్రియాంక, ప్రియదర్శిని, ఇంద్రజ పాల్గొన్నారు.

చేతి సంచులపై అవగాహన

నవతెలంగాణ-చివ్వెంల

ఇంట్లో నుండి బయటికి వెళ్లేటప్పుడు సెల్ ఫోన్‌తో పాటు చేతి సంచి తీసుకుని వెళ్లడం మన బాధ్యతగా మారి పర్యావరణాన్ని రక్షించుకున్న వారు అవుతామని గ్రీన్ క్లబ్ అధ్యక్షులు ముప్పారపు నరేందర్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం చేతి సంచుల వాడకంపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్‌తో కలిగే అనర్థాలు, డ్రైనేజీలు, మ్యాన్ హోల్స్ నిండిపోవడం తడి చెత్త కవర్లలో వేసి పారవేయడం పొడి చెత్తను వేరు పరచకపోవడంతో పశువులు, పక్షులు, జలచరాలు అన్ని కవర్లతో పాటు ఆహారం తినడం మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆహార పదార్థాలను ప్లాస్టిక్ కవర్లలో పార్సిల్ తెచ్చుకుని తినడం ద్వారా ఎక్కువ మంది క్యాన్సర్ కు గురి అవుతున్నారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు చేతి సంచులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీవీ లక్ష్మీనారాయణ, తల్లాడ రామచంద్రయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
మంగళవారం | మార్చి 11, 2025 | www.navatelangana.com

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి



- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్లు వీరారెడ్డి, గంగాధర్‌లు అన్నారు. సోమవారం వారు వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 60 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 40, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 5, మున్సిపాలిటీ 4, ఏ.డి హ్యాండ్లూమ్ 2 ,జిల్లా పంచాయితీ 2, హౌసింగ్, ఏడి మత్యశాఖ, వ్యవసాయ, శిశు సంక్షేమ, జిల్లా మార్కెటింగ్ , ఎస్సీ ట్రాన్స్‌కో, వైద్యశాఖ కు ఒక్కొకటి చొప్పున వచ్చాయి. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్య ద్వారానే అణగారిన వర్గాల చైతన్యం

నవతెలంగాణ-భువనగిరి



సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి సోమవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏశాల అశోక్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే విద్య ద్వారానే అణగారిన వర్గాలు చైతన్యవంతం అవుతారని భావించి భర్త చేసే సామాజిక కార్యక్రమాలలో మరియు భర్త స్థాపించిన సత్యశోధక్సమాజ సంస్థ కార్యక్రమాలలో విద్యకు అత్యంత ప్రాధాన్యత నియడం జరిగిందన్నారు. బాలికలను స్కూలుకు రప్పించడం కోసం ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులకు నచ్చజెప్పి ఒప్పించే పని చాలా కష్టపడి నేర్పించిందని అన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో బీసీ నాయకులు పుట్ట రమేష్, ఉప్పుల కొమరయ్య, నీలం నరసింహ, దాసరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

- భద్రతలేని ఉద్యోగం.. సమయానికి అందని వేతనాలు
- మురికిలో పని.. చాలీచాలని జీతాలు
- జీపీ కార్మికులపై ప్రభుత్వాల చిన్నచూపు
- అప్పులు చేసి కుటుంబాలను పోషిస్తున్న కార్మికులు

గ్రామపంచాయతీల్లో పారిశుధ్య కార్మికుల జీవితాలు కడుదుర్భరంగా మారాయి. చేసేది మురికిలో పని- అయినా చాలీచాలని జీతం. వచ్చే జీతం కూడా ప్రతినెలా రాని పరిస్థితి. కనీస వేతన చట్టం లేదు, ఉద్యోగ భద్రతలేదు, ఆరోగ్య, ప్రమాద బీమా లేదు, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు లేవు. తాము చేస్తున్న పనికి ప్రభుత్వం ఎప్పుడైనా భద్రత కల్పించక పోతుందా అనే మొండి ధైర్యంతో పారిశుద్ధ్య కార్మికులు కాలమెల్లదీస్తూ వస్తున్నారు. తాము రోగాల బారిన పడతామని తెలిసికూడా ఇదే పనిని చేస్తున్నారు. ప్రతి నెల జీతాలు రాకపోయినా కార్మికులు అప్పులు చేసి కుటుంబాలను పోషిస్తూ దుర్భర జీవితాలను గడుపుతున్న పరిస్థితి.



జీపీ కార్మికుల బతుకులు.. దుర్భరం

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మురికిని శుభ్రం చేసే పారిశుద్ధ్య కార్మికుల పట్ల పాలకులు, అధికారులకు చిన్నచూపు చూపిస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులు లేకపోతే గ్రామాలన్ని కంపుకొడతాయని తెలుసు.అయినా వారికి ఇవ్వాల్సిన కనీస వేతనం ఇవ్వడం లేదు. ఇచ్చే అతి తక్కువ జీతాలను నెల నెల ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం సరికాదని అనేక విమర్శలొస్తున్నాయి. పారిశుద్ధ్య రంగంలో పనిచేసే కార్మికులు 99 శాతం మంది దళిత సామాజిక వర్గాలకు చెందిన వారై ఉన్నారు. దళితులనే నిర్లక్ష్యమో, మురికి పని చేస్తున్నారనే చిన్న చూపో అర్థం కావడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జీతాలు చెల్లించడంతోపాటు ఆన్లైన్లో పేర్లు నమోదు చేయడంలోనూ నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.లక్షల కొద్ది జీతాలు తీసుకుంటూనే అవినీతికి పాల్పడే ఆయా శాఖ అధికారులకు నెలసరి జీతాలు చెల్లిస్తున్న పాలకులు గ్రామాలను చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉంచే పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇచ్చేందుకు ఎందుకు చేతులు రావడంలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.మండలంలో 31 గ్రామపంచాయతీలో ఉండగా 175 మంది కార్మికులు పనిచేస్తున్నారు.వీళ్లలో 101 మంది పేర్లు ఆన్లైన్లో నమోదయ్యాయి.74 మంది కార్మికుల కార్మికుల పేర్లు ఆన్లైన్లో నమోదు కాలేదు.ఆన్లైన్లో పేర్లు నమోదు అయిన వారికి తక్కువ నెలల జీతం,పేర్లు నమోదు కాని వారికి ఎక్కువ నెలల జీతం పెండింగ్ లో ఉన్నాయి.మండలంలో ఒక్కొక్క కర్మికునికి 3నెలల నుంచి 10 నెలల జీతాలు రావాల్సి ఉన్నది. మండలంలోని కడపగండితండాకు చెందిన కరంతో జాగ్రు కొన్ని ఏళ్లుగా పనిచేస్తున్న ఆన్లైన్లో పేరు నమోదు చేయలేదు.పది నెలలుగా జీతాలు చెల్లించాల్సి ఉంది. జనగాం గ్రామపంచాయతీలో 14 మంది కార్మికుల పనిచేస్తుండగా ఆరు నెలల జీతాలు పెండింగ్లో ఉన్నాయి.ఆరుగురి పేర్లు ఆన్లైన్లో నమోదు చేశారు.మిగిలిన 8 మంది పేర్లు నమోదు చేయలేదు. చిమిర్యాలలో నలుగురి కార్మికులకు 3 నెల్ల జీతాలు చెల్లించాల్సి ఉంది.నారాయణపురంలో 14 మంది కార్మికులు ఉండగా పదిమంది పేర్లు ఆన్లైన్లో నమోదు చేశారు మిగిలిన నలుగురు పేర్లు నమోదు చేయలేదు. మొత్తం కార్మికులకు మూడు నెలల జీతాలు చెల్లించాల్సి ఉంది.సర్వేలు గ్రామాల్లో 10మంది కార్మికులకు 3 నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి.

అందరి పేర్లు ఆన్లైన్లో చేర్చాలి: సీపీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి



ప్రతి కార్మికుని పేరు ఆన్లైన్లో చేర్చి ప్రతినెల జీతాలు చెల్లించాలి. బూట్లు, గ్లౌజులు, సబ్బులు, నూనె అందజేయాలి. రూ.10 లక్షల ప్రమాద బీమా చేయాలి. బీమా డబ్బులను ప్రభుత్వమే చెల్లించాలి. కనీస వేతన చట్టం అమలు చేయాలి. వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయాలి. ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలి. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి. విభాగాల వారీగా పని విభజన చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి.

10 నెలలుగా జీతాలు లేవు: కరెంటోతు జగ్రు- కడప గండితండా



పది నెలలుగా జీతాలు లేవు అప్పు చేసి కుటుంబాన్ని పోషిస్తున్నాను. 6ఏళ్ళుగా పని చేస్తున్నా ఆన్లైన్లో పేరు ఎక్కించడం లేదు. ఇన్సూరెన్స్,ఈఎస్ఐ,పీఎఫ్ ఆంటీ సౌకర్యాలు అసలుకే లేవు.ఆన్లైన్లో పేరెక్కించాలని తిరుగుతూనే ఉన్నా ప్రతినెల జీతం వచ్చేటట్టు చూడాలి.

జీతాలు రాక అప్పులు చేస్తున్నం: భద్రగోని వెంకటయ్య జనగాం



ప్రతినెల జీతాలు రాకపోవడంతో అప్పులు చేసి కుటుంబాలను పోషించాల్సి వస్తుంది. ఇచ్చేదే తక్కువ జీతం 6నెలల నుంచి జీతాలు చెల్లించకపోతే ఎట్లా బతుకుతాం ప్రభుత్వమే ఆలోచించాలి. వేరే ఉద్యోగులకు నెల నెల జీతాలు ఎందుకు ఇస్తారు మాకెందుకు ఇవ్వరు. మేమంటే ఎందుకు ఇంత నిర్లక్ష్యం. ప్రతినెల జీతాలు ఇవ్వాలి.

పాడి రైతుల సమస్యలపై నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా



- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నరసింహులు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

మదర్ డెయిరీ, విజయ డెయిరీ సంస్థలను కాపాడాలని కోట్లాది రూపాయల పెండింగ్ బిల్లులను వెంటనే రైతులకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ పాడి రైతుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు (మార్చి 11న) జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నరసింహులు పిలుపునిచ్చారు. సోమవారం యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూర్ పాల సేకరణ కేంద్రం వద్ద ధర్నా కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. వ్యవసాయ రంగంలో పాల ఉత్పత్తి రైతులకు పెద్ద వనరుగా ఉన్న నేపథ్యంలో విజయ డెయిరీ మదర్ డెయిరీల పాలనా వైఫల్యం మూలంగా ప్రైవేట్ డెయిరీలు రైతులను విపరీతంగా మోసం చేస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు రాజకీయాలకతీతంగా పాల రైతులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బబ్బురి పోశెట్టి, మాజీ సర్పంచ్ భీమ గాని రాములు గౌడ్, పాల సంఘం చైర్మన్ జోగు శ్రీనివాస్, కల్లె స్వామి, జమ్ము సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూరు:

పాల రైతులకు మదర్ డెయిరీ నాలుగు బిల్లులు, విజయ డెయిరీ రెండు బిల్లులు బకాయి పడ్డ మొత్తం 85 కోట్ల రూపాయలను వెంటనే పాల రైతులకు చెల్లించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొల్లూరి అంజనేయులు, విజయ డెయిరీ పాల సంఘం చైర్మన్ కొల్లూరు వరప్రసాద్ మదర్ డెయిరీ పాల సంఘం చైర్మన్ బరిగెల నవనీత సంబంధిత యాజమాన్యాలను డిమాండ్ చేశారు. సోమవారం మోటాకొండూర్ మండల పరిధిలోని



ఆరెగూడెం గ్రామంలో పాల రైతులతో కలిసి నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు సంబంధించినటువంటి కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పుల్లె నరసింహులు గాజుల మల్లేష్ పుల్లె మల్లయ్య కొల్లూరు నాగరాజు మారబోయిన లక్ష్మయ్య కొల్లూరి శ్రీహరి కొల్లూరి దుర్గాప్రసాద్ పేరబోయిన చంద్రయ్య గాజుల శ్రీనివాస్ సిల్వేర్ రాములుకొల్లూరి సుగుణ నాగలక్ష్మి గీత అఖిల తదితరులు పాల్గొన్నారు.

వర్కట్‌పల్లిలో నూతన సింగిల్ విండో భవనాన్ని నిర్మించాలి



నవతెలంగాణ-వలిగొండ రూరల్

వర్కట్‌పల్లి గ్రామంలో పాత సింగిల్ విండో కార్యాలయ ప్రాంగణంలో నూతన భవనాన్ని వెంటనే నిర్మించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. సోమవారం వర్కట్‌పల్లి గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ సమావేశం మాజీ ఉపసర్పంచ్ ఆకుల మారయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి సిర్పంగి స్వామి హాజరై మాట్లాడారు. గ్రామంలో గల పాత సింగిల్ విండో కార్యాలయ భవనం పూర్తిగా శిథిలవస్థకు చేరి కూలిపోవడానికి సిద్ధంగా ఉందని దాని స్థానంలో నూతన భవనాన్ని వెంటనే మంజూరు చేసి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగిల్ విండో చైర్మన్ల ఎన్నికలో రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి, మెట్టు రవీందర్ రెడ్డి, చేగూరి నరసింహ, మాజీ ఉపసర్పంచ్ మాదుగుల వెంకటేశం, శాఖ సహాయ కార్యదర్శి రొండి మల్లేశం, నాయకులు గోవుకిష్టయ్య, మెట్టు లక్ష్మమ్మ, మాడుగుల కృష్ణవేణి పాల్గొన్నారు.

మహిళలు సాధికారత సాధించాలి

- జిల్లా పరిషత్ సీఈఓ ఎన్.శోభారాణి

నవతెలంగాణ-భువనగిరి



ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు సాధికారత సాధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ ముఖ్య కార్యా నిర్వాహణాధికారిని ఎన్.శోభారాణి అన్నారు. ఆక్షన్ ఎయిడ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని పశుసంవర్ధక శాఖ సమావేశహాల్‌లో మహిళా దినోత్సవ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా శోభారాణి సావిత్రి బాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని ఇందుకు గాను ప్రభుత్వ పథకాలన్నింటిని సద్వినియొగం చేసుకోవాలని అన్నారు. అలాగే మహిళా అభివృద్ధి, సంక్షేమ పదకాలతో పాటుగా మహిళలు మరియు పిల్లల రక్షణ కోసం ఉన్న చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇందుకు గ్రామాలలో అవగాహన కల్పిస్తున్న ఆక్షన్ ఎయిడ్ సంస్థ కృషి అభినందనీయమని అన్నారు. సీడీపీఓ శైలజ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానంతో సభ్యదేశాల ఆమోదంతో మార్చి ఎనిమిదవ తేదీన ప్రపంచమంతా మహిళా దినోత్సవం జరుపుకుంటారన్నారు. ఆక్షన్ ఎయిడ్ ప్రోగ్రాం లీడ్ డాక్టర్ ఇర్ఫాన్ మాట్లాడుతూ ఆక్షన్ ఎయిడ్ గత యాభై మూడు సంవత్సరాలుగా సామాజిక సేవ చేస్తున్నదని జిల్లాలో ఏడూ గ్రామాల్లో పిల్లలు, మహిళలు, వలస కార్మికులతో కలిసి పనిచేస్తున్నదని అన్నారు. ముఖ్యంగా మహిళ సాధికారత కోసం తమ సంస్థ కృషి చేస్తున్నదని అందులో భాగంగా నైపుణ్య శిక్షణలు ఇస్తున్నామని యువతులకు డ్రైవింగ్ లో శిక్షణ ఇచ్చి డ్రైవింగ్ లైసెన్స్ కూడా ఆక్షన్ ఎయిడ్ ఇప్పించేందుకు కృషి చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురుపంగ శివలింగం అధ్యక్షత వహించగా ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మ, ఎల్ ఆర్ పి కో ఆర్డినెటర్ కవిత వాలింటర్లు చంద్రకళ, మాధవి, వీలీడ్ కోఆర్డినేటర్ మల్లీశ్వరి, వివిధ గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) పాదయాత్ర



- పార్టీ జిల్లా నాయకులు మేక అశోక్ రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండల సమగ్రాభివృద్ధి - ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండల వ్యాప్తంగా ఈనెల 23 నుండి 28 వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా చైతన్య పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య కోరారు. స్థానిక రామన్నపేట సుభాష్ సెంటర్ లో సోమవారం పాదయాత్ర వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం యాత్ర బృందం సభ్యులతో పార్టీ మండల కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రి శిథిలావస్థకు చేరి కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో సరైన వైద్యం అందడం లేదన్నారు. అన్ని గ్రామాల లింక్ రోడ్లను బీటీ రోడ్లుగా అభివృద్ధి చేయాలనే ప్రధాన డిమాండ్లతో 24 గ్రామాలలో 6 రోజులపాటు 132కి.మీ పాదయాత్ర చేయటం నిర్వహించనున్నామన్నారు. చివరి రోజున తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రజలతో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే కలెక్టరేట్ ముందు వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, అవసరమనుకుంటే ఆమరణ దీక్ష కూడ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య, పాదయాత్ర బృందం సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, గన్నెబోయిన విజయభాస్కర్, గొరిగె సోములు, బొడిగె రజిత, వేముల సైదులు, మేడి గణేష్, కొమ్ము అంజమ్మ శానగొండ రామచంద్రం, మండల కమిటీ సభ్యులు నాగటి ఉపేందర్, గాదె నరేందర్, బావండ్లపల్లి బాలరాజు, రషీద్, నీల ఐలయ్య, పులి బిక్షం, కొమ్ము అంజయ్య, శ్రవణ్ కుమార్ ఉన్నారు.

ఘనంగా మహా పూర్ణాహుతి చక్రతీర్థ స్నానం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయంలో మహా పూర్ణహూతి చక్ర తీర్థ స్నానం ఘనంగా చేపట్టారు . సమస్త లోకాలు సుఖ శాంతి మయములు కావాలని ఉత్సవ ప్రారంభంలో దేవత ఆహ్వాన మంత్రంతో ఆహ్వానింపబడిన సమస్త దేవ కోటి వేదమంత్ర పూర్వకంగా హవనాల ద్వారా హవిస్తులను అందజేసి వారి ప్రసన్నులను గావించుకొనుటయే మహా పూర్ణహుతి వేడుక ప్రత్యేకతని అర్చకులు తెలిపారు. ఉత్సవాల లో భాగంగా ఆలయంలో సాయంత్రం శ్రీ పుష్పయాగం దేవతో ద్వాసన శ్రీ పుష్ప యాగం చేపట్టారు. బ్రహ్మోత్సవాలలో ధార్మిక సాహిత్య సంగీత మహాసభలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఉచిత వైద్య శిబిరం కూడా నీలిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

యాదాద్రి సన్నిధిలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట




యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని సోమవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకున్నారు. కొండపై స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహా పూర్ణహుతిలో కూడా ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.కొండపైకి చేరుకున్న గవర్నర్కు జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఈఓ ఏ భాస్కర్ రావు లు స్వాగతం పలికారు.ఆలయ అర్చకులు గవర్నర్కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శనానంతరం వేద ఆశీర్వచనం చేశారు .పూజల అనంతరం గవర్నర్ కు దేవస్థానం ఆధ్వర్యంలో స్వామి వారి ఫోటో,శేష వస్త్రాలు ,లడ్డు ప్రసాదం ను ఈఓ అందచేశారు.

కౌలురైతు కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట



బోర్లు ఎండిపోయి, అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యకు పాల్పడిన కౌలురైతు మోటే నరసింహ కుటుంబానికి ప్రభుత్వం రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన మోటె నరసింహ క్రిమిసంహారకమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడడంతో సోమవారం ఆయన భౌతికకాయాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రైతు సంఘం ఆధ్వర్యంలో సందర్శించి నివాళులర్పించి మాట్లాడారు. సాగు పెట్టుబడికి అప్పులు తెచ్చి, అప్పులు తీరే మార్గం కనిపించకపోవడంతో ఆవేదనతో ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం, బీఆర్ఎస్ నాయకులు కూనూరు ముత్తయ్య, సిపిఎం పార్టీ నాయకులు బావండ్లపల్లి బాలరాజు, రైతు సంఘం నాయకులు అంబటి సురేందర్ రెడ్డి, పాల సంఘం చైర్మన్ బలుగురి ఉపేందర్, మోటే స్వామి తదితరులు ఉన్నారు.

ఆపదలో ఉన్నవారికి ప్రభుత్వ సహాయ నిధి భరోసా

నవతెలంగాణ-మోత్కూర్



మోత్కూరు మండలం, ముషిపట్ల గ్రామానికి చెందిన బుషిపాక నవీన్ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా సోమవారం సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.60వేల చెక్కును జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, అందజేశారు. ఆర్థికంగా వెనుకబడిన, అత్యవసర వైద్య సహాయం అవసరమైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ అత్యవసర సమయంలో ఆర్థిక భరోసాను అందిస్తుందని, ఈ నిధిని మరింత మందికి చేరవేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తండా సత్తయ్య,పనకబండ మాజీ సర్పంచ్ సుదగాని పాండు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరసనిపల్లి సందీప్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొనతం నరేందర్ రెడ్డి,నాయకులు బొల్లేపల్లి శ్రావణ్, ఆలకుంట్ల నరసింహ, ఆలకుంట్ల శ్రీను పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలు నిర్మించడమే గణేష్‌కు నిజమైన నివాళి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ప్రజాసమస్యల పరిష్కారం కొరకు పోరాటాలను నిర్మించడం ద్వారానే భువనగిరి గణేష్‌కు నిజమైన నివాళులర్పించినట్లు అవుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో సోమవారం అమరుడు కామ్రేడ్ బోనగిరి గణేష్ సంతాపసభ సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ అధ్యక్షతన పెద్దమ్మ వాడలో స్వగృహం వద్ద నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. భోనగిరి గణేష్ మరణం ఈ ప్రాంత యువజన ఉద్యమాలకు ప్రజా పోరాటాలకు తీరని లోటని అన్నారు. బడుగు బలహీన వర్గాలను ఐక్యం చేసి బలమైన ప్రజా పోరాటాలు నిర్మించడమే భువనగిరి గణేష్ కు నిజమైన నివాళులర్పించినట్లు అవుతుందన్నారు. గణేష్ తను చదువుతున్న కాలం నుండే విద్యార్థి సంఘంలో చేరి విద్యార్థి సంఘం నాయకుడుగా విద్యార్థి సమస్యలపై పోరాటాలతో పాటుగా యువజన ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యారని గుర్తు చేశారు. యువత ప్రజా సమస్యల పరిష్కారం కోసం గణేష్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు.ఆలేరు ప్రాంతం కమ్యూనిస్టు పోరాటాలకు, త్యాగాలకు నేలవైన ప్రాంతమని, ఇక్కడ అనేక పోరాటాలు అమరుల త్యాగాల స్ఫూర్తితో ప్రేరణ పొందిన గణేష్ లాంటి యువత నేడు ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు అర్థం చేసుకొని ప్రజా పోరాటాల్లో ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం , మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ ,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ ,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ మోరిగాడి చంద్రశేఖర్, సిపిఐఎం నాయకులు మొరిగాడి రమేష్, మాజీ సర్పంచ్ లు సూదగాని సత్య రాజయ్య, జూకంటి పౌలు ,నల్ల మాస తులసయ్య , డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండి సలీం ,ఎండి సాజిద్ , పట్టణ నాయకులు తాళ్లపల్లి గణేష్, గనగాని మల్లేష్, వడ్డేమాన్ బాలరాజు, పిక్క గణేష్, బోప్పిడి యాదగిరి, చేన్న రాజేష్ ,కాసుల నరేష్ ,మాదాని నవీన్ ,వడ్డేమాన్ విప్లవ్ ,మొరిగాడి అశోక్ , మొరిగాడి అంజయ్య ,కటకం సుదర్శన్ , కొరుటూరి ఉపేందర్, ఎక్కాల్దేవ్ భాస్కర్ ,యసరపు ప్రసాద్ ,గొడుగు దాసు, గాడిపల్లి ప్రశాంత్, మంగళంపల్లి శివ ,ప్రభాకర్, సాయిని కళ్యాణ్ పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-తుర్కపల్లి



సీపీఐ(ఎం) పోరు బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం తుర్కపల్లి మండలంలోని ములకలపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ.. ములకలపల్లి గ్రామంలో గతంలో పోసిన ఎస్సీ కాలనీకి పోయే సిసి రోడ్డు పగిలి గుంతల మయంగా మారిందని సిసి రోడ్డుకు ఇరువైపులా మట్టి లేక ఫోర్ వీల్ వాహనము వస్తే టూ వీలర్ వాహనము గుంతలో పడిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ములకలపల్లి మెయిన్ రోడ్డు నుండి ములకలపల్లి గ్రామం మీదుగా గొల్లగూడెం వరకు వేయాల్సిన బీటీ రోడ్డు టెండర్ అయి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటివరకు కలవట్టులు మాత్రమే కట్టి మట్టి కుప్పలు పోసి వదిలేయడం జరిగిందన్నారు. ములకలపల్లి మెయిన్ రోడ్డు నుండి గ్రామ కు వెళ్లే దారిలో బ్రిడ్జి నిర్మాణం రింగులు తోటి నిర్మించడం వల్ల బిర్జి చాలా లోతులో ఉండి ఇటువైపు రోడ్డు అటువైపు రోడ్డు చాలా హైట్ లో ఉండి భవిష్యత్తులో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఈ బీటి రోడ్డును అధికారులు ప్రభుత్వం కాంట్రాక్టర్లు వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, మండల కమిటీ సభ్యులు తూటి వెంకటేశం, ములకలపల్లి శాఖ కార్యదర్శి గుండెబోయిన, వెంకటేశం, నాయకులు సిల్వర్ పెంటయ్య, యాకూబ్ భూక్య, లక్ష్మి గుంటి లక్ష్మి, మల్లమ్మ, సత్తయ్య, కొమురయ్య, మల్లయ్య, చింటూ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-రాజాపేట



ఇసుక అక్రమ రవాణాను నివారించాలని కోరుతూ.. మండల పరిధిలోని రేణిగుంట, బేగంపేట గ్రామ రైతులు ప్రజలు అఖిలపక్ష నాయకులు, సీపీఐ పార్టీ శ్రేణులు సోమవారం 150 మందికి పైగా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి గ్రీవెన్స్‌లో కలెక్టర్కు ఫిర్యాదు చేసారు. గత కొన్ని రోజులుగా 15 ఇసుక ట్రాక్టర్లు అక్రమ ఇసుక రవాణా జోరుగా చేస్తూ అదేమిటనే అడిగిన వారిని అడ్డువచ్చిన వారిపై దాడులకు పాల్పడుతూ దౌర్జన్యం చేస్తున్నారని, రెవెన్యూ పోలీసుల అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలాంటి పరిస్థితి దాపురించిందని వారు తెలిపారు. వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా అడ్డగోలుగా సాగుతూ ఉండడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి పంటలు ఎండిపోయాయని వాగు పక్కన ఉన్న వ్యవసాయ బావులు కూడా నీరు లేక ఇబ్బంది పడుతున్నట్లు రైతులు చెప్పారు. అక్రమ ఇసుక రవాణాతో బోర్లు పట్టి పోగా పొలాలు ఎండిపోకుండా గ్రామంలోని మురికి కాలువల నీటిని పంట పొలాలకు తరలిస్తున్నట్లు రైతులు చెప్పారు. గ్రామానికి చెందిన వేముల యాదగిరి అనే రైతు మురికి నీటిని ఒక గుంతలలోకి తరలించి మోటారు ద్వారా పంట పొలాలకు మురికి నీరు అందిస్తూ పంటను రక్షించుకుంటున్నట్లు, దౌర్భాగ్యమైన స్థితికి అక్రమ ఇసుకరా అనే కారణమని వారు చెబుతున్నారు. యాదాద్రి భువనగిరి కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో రాజపేట మండలంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని సీపీఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ స్పందించి అక్రమ ఇసుక రవాణా అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం ఏఐటీయూసీ మండల కార్యదర్శి మూల పోచయ్య సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మూల హరినాథ్ రైతులు పాల్గొన్నారు.

బ్యాంకులో మౌలిక వసతులు కల్పించాలని ధర్నా



నవతెలంగాణ-మిర్యాలగూడ

బ్యాంకులో మౌలిక వసతులు కల్పించాలని మండలంలోని తడకమళ్ళ గ్రామంలో ఎస్‌బీఐ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రవి నాయక్ మాట్లాడుతూ తడకమళ్ళ ఎస్‌బీఐలావాదేవీల కోసం తక్కెలపాడు, తక్కెలపాడు తండా, దొండవారిగూడెం, ఆదర్శనగర్, తడకమల్ల ,కామేపల్లి ,రావులపెంట, మొల్కపట్నం ,సల్కనూరు, గ్రామాల నుండి వందలాది మంది ప్రజలు రోజు వస్తూ ఉంటారని, ఆ ప్రజలలో ముఖ్యంగా మహిళలకు బాత్రూం సౌకర్యం లేకపోయేసరికి తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అనంతరం మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు జిల్లా నగేష్, మాజీసర్పంచ్ చనగాని సైదమ్మ , వెంకటయ్య, గ్రామ శాఖ గ్రామ కార్యదర్శి పంగా అశోక్ ,జిల్లోజు శ్రీను, సైదులు, గుంటి శ్రీను , లపంగి వెంకటయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని యువతి ఆత్మహత్య

నవతెలంగాణ-మర్రిగూడ



మనస్థాపంతో ఉరేసుకొని యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం మండలంలోని దామెర భీమనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై ఎం.కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన రాజగోని రజిత(21) అదే గ్రామానికి చెందిన జి.నవీన్ ప్రేమించుకున్నారు.తల్లిదండ్రుల ప్రోత్సాహంతో నవీన్ వేరే అమ్మాయితో వివాహానికి అంగీకరించాడనే విషయం తెలుసుకున్న రజిత సోమవారం ఉదయం 8:30 ప్రాంతంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తండ్రి నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నవీన్ అతని తల్లిదండ్రులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నకిలీ డీఎస్పీని అరెస్ట్ చేసిన పట్టణ పోలీసులు

- ఉద్యోగాలు ఇప్పిస్తానని అమయాక యువత నుండి డబ్బులు వసూలు చేస్తున్న నకిలీ డీఎస్పీ
- అరెస్ట్ చేసి 18 లక్షల నగదు, కారు, పోలీస్ యూనిఫాం, 2 డమ్మీ మ్యాన్ ప్యాక్ లు స్వాధీనం
- కేసు వివరాలను వెల్లడించిన ఎస్పీ కె.నరసింహా



నవతెలంగాణ-సూర్యాపేట

ఉద్యోగాలు ఇప్పిస్తానని అమయాక యువత నుండి డబ్బులు వసూలు చేస్తున్న నకిలీ డీఎస్పీని సోమవారం జిల్లా కేంద్రంలో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు నుండి 18 లక్షల నగదు, ఒక కారు, పోలీస్ యూనిఫాం, 2 డమ్మీ మ్యాన్ ప్యాక్ లను స్వాధీనం చేసుకున్నారు.కేసు వివరాలను జిల్లా ఎస్పీ కే నరసింహా వెల్లడించారు. మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామం కు చెందిన బత్తుల శ్రీనివాస్ రావు తాను డి.ఎస్.పి ని అని పరిచయం చేసుకొని అమాయకమైన నిరుద్యోగులకు పోలీస్ డిపార్ట్మెంట్ లో, సివిల్ సప్లయ్ లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి వారి వద్ద డబ్బులు తీసుకొని జల్సాలకు పాల్పడుతున్నాడు.కొంత మందిని ఆటో డ్రైవర్ ల ద్వారా, మంగలి షాపుల ద్వారా డి.ఎస్.పి గా పరిచయం చేసుకొని పెలామణి అవుతున్నాడు.అదే విధంగా కోదాడ లో ఒక అమ్మాయికి ఎస్సై ఉద్యోగం ఇప్పిస్తానని ఆమె వద్ద రూ. మూడు లక్షలు, ఆంధ్రప్రదేశ్ లోని మాచర్ల కు చెందిన వ్యక్తి వద్ద కానిస్టేబుల్ ఉద్యోగం ఇప్పిస్తానని అతని వద్ద కొంత నగదు, గురజాల కి చెందిన వ్యక్తి వద్ద జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకున్నాడు.ఇదేవిధంగా అమాయకులను మోసగిస్తూ యథేచ్ఛగా జల్సాలకు పాల్పడుతున్నాడు. ఈ క్రమంలో స్థానిక శ్రీ గ్రాండ్ హోటల్‌లో శ్రీనివాస్‌రావు అనుమానాస్పదంగా కనిపించడంతో హోటల్ యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు శ్రీ గ్రాండ్ హోటల్ కి వెళ్లి అతన్ని అదుపు లోకి తీసుకొని విచారించారు. గతంలో ఇతని పై మఠంపల్లి, రాజమండ్రి 2 టౌన్, నర్సరావుపేట రూరల్, త్రిపురారం, మెడికొండూర్, మార్కాపురం లలో ఇదే విధంగా మోసం చేయడం తో పలు కేసులు నమోదైనాయి.వీటిపై జైల్ కి వెళ్లి బెయిలు పై వచ్చి సెప్టెంబర్ -2024 నుండి తిరిగి ఇదేవిధంగా మోసాలకు పాల్పడుతున్నాడు. కోదాడ కి చెందిన అమ్మాయికి ఎస్సై ఉద్యోగం కోసం తీసుకున్న డబ్బులలో రూ. పద్దెనిమిది లక్షలు అతని వద్ద నుండి రికవరీ చేసి అతనిని రిమాండ్ కి పంపామని ఎస్పీ చెప్పారు.ఈ కేసును ఛేదించడం లో ప్రతిభ కనబరిచిన సూర్యాపేట పట్టణ సిఐ పి వీర రాఘవులు, ఎస్సై ఐగు సైదులు, ఐడి పార్టీ సిబ్బంది విద్యాసాగర్, కృష్ణ, కరుణాకర్, సైదులు, మధు లను ఎస్పీ అభినందించారు.

బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని ముస్త్యాలపల్లి , మోటకొండూర్ గ్రామాల మధ్యన బీటీ రోడ్డు వెంటనే ఏర్పాటు చేయాలని, గ్రామాలలో పేరుకపోయిన మౌలిక సమస్యలను పరిష్కారం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరి మండల పరిధిలోని ముస్త్యాలపల్లి గ్రామంలో సిపిఎం పోరుబాటలో భాగంగా గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి, మాట్లాడారు. పేదలు నివసిస్తున్న ఇండ్ల పై నుండి విద్యుత్ తీగలు వెళ్లడం వల్ల పలుమార్లు ప్రజలు ప్రమాదాల గురై ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ఆ విద్యుత్ తీగలను ఇండ్లపై నుండి తొలగించాలని కోరారు. ఏడు, ఎనిమిది గ్రామాలకు కీలకంగా ఉపయోగపడుతున్న మోటకొండూరు రోడ్డు కంకర వేసి 15 సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే లేక అనేక మంది ప్రయాణికులు ఆ బాట వెంబడి వెళుతుంటే ప్రమాదాల గురవుతున్నారని అన్నారు. రోడ్డు మధ్యలో ఉన్న బ్రిడ్జి ధ్వంసం కావడం వల్ల అక్కడ అనేకమంది ఏర్పడ్డ గుంతలో పడి కాళ్లు, చేతులు విరగొట్టుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం స్పందించి బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని, నూతన బ్రిడ్జిని నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 29న తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వల్లెద్ల అంజయ్య, శాఖ కార్యదర్శి కళ్లెం లక్ష్మీనరసయ్య, సిపిఎం నాయకులు గ్రామస్తులు వడ్డే స్వామి, సురపంగా కుమార్, గంటబోక లక్ష్మయ్య, పసనాటి నాగరాజు, పసనాటి రామచంద్రం, సంగం వెంకటేష్, పల్లపు మల్లేష్, గంధమల్ల శ్రీను, పచ్చిమట్ల యాదగిరి, సంఘం గణేష్‌పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) సర్వే



నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని రఘునాథపాలెం మఠంపల్లి గ్రామాలలో ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం సర్వే నిర్వహించారు. అనంతరం చేసి సర్వే బృందం దృష్టికివచ్చిన సమస్యలపై తహసీల్దార్ మంగ రాథోడ్‌కు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు. రుణమాఫీ విషయంలో సాంకేతిక కారణాలు సాకుగా చూపి సగం మంది రైతులకు మాఫీ కాని పరిస్థితి నెలకొంద న్నారు. రైతు భరోసా నేటికీ రెండు ఎకరాల వరకు కూడా పూర్తిగా జమకాలేక పోయిందన్నారు. గ్రామాల్లో నేటికీ రేషన్ కార్డులు, ఇండ్లస్థలాలు, ఇండ్లు లేక నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చికి క్వింటాకు 25 వేలు ఇవ్వటంలో ప్రభుత్వం చొరవ చూపట్లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్, మండల కమిటీ సభ్యులు పోడిచెట్టు రాము తదితరులు పాల్గొన్నారు.



జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలకు పుట్టగూడెం విద్యార్థి

నవతెలంగాణ-రాజాపేట

మండల పరిధిలోని పుట్టగూడెం గ్రామానికి చెందిన భూక్య ప్రసాద్ హైదరాబాదులో జరిగిన తెలంగాణ అసోసియేషన్ ఖేలో ఇండియా మౌంటెన్ సైక్లింగ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. పుట్టగూడెం గ్రామస్తులు వివరాలు చెప్పారు. సిద్దిపేట స్కూల్ లో చదువుతున్న భూక్య ప్రసాద్ నిరుపేద కుటుంబానికి చెందిన వాడిగా తెలిపారు. ఆయన ప్రతిభ పట్ల గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

చాకలి ఐలమ్మ సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎలిజాల శంకర్



నవతెలంగాణ-శాలిగౌరారం

చాకలి ఐలమ్మ సంఘం తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్ బత్తరాజు లక్ష్మణ్ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జిల్లా నూతన కమిటీ కమిటీని ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథిగా ఫౌండర్‌ప్రెసిడెంట్ రచయిత బడారి నాగేశ్ కురుమ పాల్గొని నల్గొండ జిల్లా అధ్యక్షునిగా ఎలిజాల శంకర్ నియామక పత్రంతో పాటు చాకలి ఐలమ్మ చిత్రపటాన్ని తెలంగాణ తల్లి వీరనారి చాకలి ఐలమ్మ చరిత్ర పుస్తకం అందజేశారు. ఈ సందర్భంగా బడారి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తి కొనసాగిస్తూ భావజాల వ్యాప్తి కొనసాగించేదయంలో భాగమే నాని అన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో మండలాల్లో గ్రామాల్లో కూడా కమిటీ వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దూదిగామ నాగరాజు బుత్తరాజు సైదులు తుపాకుల ప్రవీణ్,ప్రసాద్ భూతరాజు గిరి,రామలింగం లింగస్వామి,శంకర్ బత్తరాజు యాదగిరి,ప్రసాద్ ఎస్ యాదగిరి పి నరసింహ దేవేందర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఎండిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి



నవతెలంగాణ-మునగాల

రాష్ట్ర ప్రభుత్వం ఎండిన పంట పొలాలకు ఎకరానికి 30 వేల నష్ట పరిహారం అందించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బుర్రి శ్రీరాములు డిమాండ్ చేశారు. సోమవారం పోరుబాట కార్యక్రమంలో భాగంగా నేలమర్రి ఈదుల వాగు తండాలో ఎండిన వరి పంటలను పరిశీలించారు. శ్రీ రాంసాగర్‌కు సరిపడా నీటిని విడుదలచేే యకుండా ప్రభుత్వం రైతులను నష్టాల పాల్జేసిందని విమర్శించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూచించారు. స్వామినాథన్ కమి షన్ అమలు చేయాలన్నారు. కాం గ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలైనా పేదవారికి ఒరిగిందేమి లే దని ఆయన ఆరోపించారు. మండ ల సమస్య లను పరిష్కరించాల ని రైతులకు నష్ట పరిహారం ఇవ్వ కపోతే ఆందోళనలు నిర్వహిస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యు లు బచ్చలకూర స్వరాజ్యం, మం డల కమిటీ సభ్యులు,చందా చం ద్రయ్య,వీరబోయిన నెహ్రూ నా యకులు బట్టుపల్లి ఉపేందర్, మందవ వెంకటాద్రి,సురభి వెంకటనా రాయణ,గోపయ్య, కృష్ణారెడ్డి, బ్ర హ్మం, డివైఎఫ్ఐ,ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సంస్థాన్‌లో పీఎన్‌ఎం చైతన్య యాత్ర



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండలంలోని లింగవారిగూడెం, కొత్తగూడెం, వావిళ్ళపల్లి గ్రామాల్లో సోమవారం పీఎన్ఎం ప్రజా చైతన్య యాత్రను నిర్వహించారు. డబ్బులకు ఓట్లు అమ్ముకో వద్దంటూ ప్రజలను చైతన్య పరిచారు. డబ్బు రాజకీయాలను ఓటు అనే ఆయుధంతో తిరస్కరించాలని కోరారు. పాలకు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కళారూపాల ద్వారా ప్రజలకు వివరించారు.ఆయా గ్రామాల్లో గొర్రెలు తిరగబడితాయి అనే వీధి నాటకాలను ప్రదర్శించారు.పీఎన్ఎం యాత్రకు ప్రజల నుండి విశేషాలు ఆదరణ లభించింది. వావిళ్ళపల్లి గ్రామంలోని కళాకారులు పాడుతున్న పాటలకు ఆకర్షితులై పార్టీలకతీతంగా టీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు శ్రీరాముల నరసింహ,కాంగ్రెస్ మాజీ సర్పంచ్ వంగూరి సత్తయ్య మద్దతును పలికారు.సంఘీభావ ప్రసంగం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గుంటోజు శ్రీనివాసాచారి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల నరసింహ,పీఎన్ఎం జిల్లాఅధ్యక్ష, కార్యదర్శులు ఈర్లపల్లి ముత్యాలు, గంటెపాక శివ,జిల్లా కమిటీ సభ్యులు బిక్షపతి, శ్రీకృష్ణ, నరేష్, కళాకారులు చాముండేశ్వరి, నర్సమ్మ, మానస,మధు, చింటూ పాల్గొన్నారు.

పిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో రిసెర్చ్ స్కాలర్‌గా సాయిరాం ఎంపిక

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణానికి చెందిన గంజి సాయిరాం తమిళనాడు-చెన్నైలో డాక్టర్ ఎం జి ఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ యూనివర్సిటీ లో పి.హెచ్.డి విద్యార్థిగా సోమవారం సాయంత్రం విడుదల చేసిన ఫలితాల్లో ఎంపికయ్యారు. ఇప్పటికే పిజికల్ ఎడ్యుకేషన్ లో మాస్టర్ డిగ్రీ పూర్తి చేసి, పిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ యూనివర్సిటీ నిర్వహించిన ప్రవేశ పరీక్ష, ఇంటర్వ్యూ ప్రజెంటేషన్ లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రీసెర్చ్ స్కాలర్గా ఎంపికైనట్లు సాయిరాం తెలిపారు. సోమవారం రాత్రి విలేకరులతో ఆయన మాట్లాడుతూ డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ యూనివర్సిటీలోని పిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో ప్రొఫెసర్ %ఎ% ఆఫీసర్ హెడ్ గా పనిచేస్తున్న డాక్టర్ యం.మహాలింగం పర్యవేక్షణలో "కబడ్డీ క్రీడాకారుల ఫిట్నెస్ శిక్షణ పద్ధతులకు" సంబంధించి పరిశోధన చేయనున్నట్లు తెలిపారు. తనకు కో-గైడ్ గా తమిళనాడుకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. గోవిందస్వామి వ్యవహరిస్తారని తెలిపారు. పిజికల్ ఎడ్యుకేషన్ మీద ఉన్న ఆసక్తితో పిజికల్ ఎడ్యుకేషన్ లో ఉన్నత చదువు చదవాలని కోరికతో %పిహెచ్‌డి% కోసం ప్రయత్నం చేసినట్లు వివరించారు. తనకు పిజికల్ ఎడ్యుకేషన్ కోసం సహకరించిన డాక్టర్ షేక్ హసన్ జానీ కి ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యే వేముల వీరేశం పూజలు

నవతెలంగాణ-నార్కెట్‌పల్లి

మండలంలోని ఏపి లింగోటం గ్రామంలో యాదవ్ కులస్తుల ఆరాధ్యదైవమైన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టమహోత్సవ కార్యక్రమానికి సోమవారం ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో రూ. 05 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి దూదిమెట్ల సత్తయ్య మార్కెట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య పాశం శ్రీనివాస్ రెడ్డి పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-శాలిగౌరారం



అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని సీపీఐ(ఎం) మండల నాయకులు పోలే సత్యనారాయణ, బొల్లోజు భరతమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కందెనపల్లి గ్రామంలో ఆ పార్టీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా సర్వే నిర్వహించి గ్రామంలోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ 6 గ్యారంటీలు అనే పేరుతో ప్రజలతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి అందులో ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. గ్యాస్ సబ్సిడీ ఏ ఒక్కరికి సక్రమంగా జమ కావడం లేదని, మండలంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు గుర్తించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 23, 24 తేదీలలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు జరిగే రిలే దీక్షలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేపూరి వరమ్మ బండారి సత్తెమ్మ చేపూరి మదనమ్మ బొల్లోజు శేషాచారి మర్రి సైదమ్మ సునీత వాణి తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ మండల 9వ మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మునుగోడు

యువజన సమస్యలతో పాటు స్థానిక సమస్యల పైన ఉద్యమాలను నిర్మిస్తూ డీవైఎఫ్ఐ తొమ్మిదవ మండల మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి , మిర్యాల భరత్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో డివైఎఫ్ఐ తొమ్మిదవ మండల మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ1980 సంవత్సరంలో నవంబర్ 1, 2,3, తారీకులలో పంజాబ్ రాష్ట్రంలోని లూథియానాలో మొదటి మహాసభలో ఏర్పడిందని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు యువజన సమస్యల మీద, స్థానిక సమస్యల మీద అనేక పోరాటాలు నిర్వహిస్తూ భారతదేశంలోనే ఒక కోటి 50 లక్షల సభ్యత్వం తోటి అతిపెద్ద యువజన సంఘం ఎదిగిందని తెలియజేశారు. మన మునుగోడు మండలంలో కూడా అనేక సమస్యల మీద పోరాటాలు నిర్వహించామని, యువకులు చెడు మార్గంలో నడవకుండా గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతి పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొడ్డుపల్లి నరేష్, శ్రావణ్, శివకృష్ణ, ప్రజాసంఘాల నాయకులు ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏవియేషన్‌పై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-కోదాడటౌన్

పీఎం శ్రీ బాయ్స్ హై స్కూల్ కోదాడ యందు సోమవారం విద్యార్థులకు ఏవియేషన్ పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. కోదాడ పట్టణం శ్రీరంగాపురం కు చెందిన ఉయ్యాల భ్యాతి అమెరికాలో పైలెట్ కోర్సు చదువుకొని అక్కడే స్థిరపడి ఏ వి యేషన్ పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ శిక్షణ ఇవ్వనున్నట్లు బాయ్స్ హై స్కూల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు. 17 సంవత్సరాలు వయసు కలిగిన విద్యార్థిని విద్యార్థులు ఏవియేషన్ కోర్స్ నందు చేరవచ్చునని దానికి కావలసిన సమాచారం అవగాహన శిక్షకు సంబంధించిన విషయాలను తెలియచెప్పినారు. మన ప్రాంత వాసి అమెరికాలో స్థిరపడి జన్మభూమి పట్ల మమకారంతో విద్యార్థులకు అవగాహన శిక్షణకు సంబంధించిన సమాచారాన్ని అందించడం పట్ల కోదాడ మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ అభినందించి, శాలువాతో సన్మానించడం జరిగింది. పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు తమ అభిరుచి మేరకు ఏవియేషన్ కోర్సులో చేరవచ్చునని, ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. మీనాక్షి ఉపాధ్యాయులు ఎస్ కే. కాజామి యా, ఎం వీర బ్రహ్మచారి, కే రామకృష్ణ, ఎం. జానకి రామ్, ఎస్. బ్రహ్మానందం, కె వి. శ్రీనివాస్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు చందా శ్రీనివాసు ఎస్కే జాఫర్ విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | మార్చి 11, 2025 | www.navatelangana.com

రావుల మొగిలమ్మకు సంతాపం

నవతెలంగాణ-చండూరు



గట్టుప్పల మండలంలోని వెలమకన్నె గ్రామం చెందిన సీపీఐ(ఎం) సానుభూతి సభ్యురాలు రావుల మొగిలమ్మ (75) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం ఆమె మృతదేహాన్ని పూలమాలవేసి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీకి ఆమె సాన్భూతి సభ్యురాలుగా ఉండి పార్టీకి సేవలందించారన్నారు. పార్టీ తీరని లోటుగా ఆయన భావించారు.ఈ కార్యక్రమంలో చాపల మారయ్య, టేకుమట కృష్ణ,చిక్కుల సైదులు, చిక్కుల బుచ్చయ్య, జనగాం భిక్షం, పెట్టగల అబ్బయ్య, పర్సగోని యాదగిరి, రావుల గోపాల్, రావుల వెంకన్న, కర్నాటి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

టిఫిన్ బాక్సులు పంపిణీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్ పల్లి పట్టణములో మనం స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా 193 వ రోజు న ముప్పిడి ఇస్తారి - పిచ్చమ్మ జ్ఞాపకార్థంగా వారి దత్తత పుత్రిక చింతకింది పుష్పలత - లింగయ్య లు, నిరుపేదలకు నిస్సహాయులకు బాటసారులకు 100 మందికి కొత్త బట్టలు, టిఫిన్ బాక్సులు,అన్నదానం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కీ, శే మా తల్లి ఆర్థికంగా స్థిరపడిన వారికి సహాయం చేసి సహాయం తీసుకున్న వారి చేతుల్లోనే హత్యకు గురికావటం మా మనసులను గాయం చేసింది.ఇక సహాయం చేస్తే నిరుపేదలకు నిస్సహాయులకు మాత్రమే సహాయం చెయ్యాలి అని నిర్ణయం తీసుకొని నార్కట్ పల్లి లో మనం స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న ప్రతిరోజూ ఉచిత అన్ననదాన కార్యక్రమం మహా పుణ్యకార్యం అని తెలిసి ఈ సంస్థ కు అన్నివిధాలుగా సహాయం చేయాలని నిర్ణయించు కున్నామని, వ్యాపార వేత్తలు ,సంపన్నులు స్థిరపడినవారు ఎవరైనా ఉంటే ఈ మహా అన్నదాన కార్యక్రమం కి చేయూతనివ్వాలని వారు కోరారు

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మల్లు వెంకట్ నరసింహ రెడ్డి భవన్‌లో మందర రామ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సూర్యాపేట రూరల్, త్రీ టౌన్ ఉమ్మడి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి నేడు వాటిని అమలు పరచడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. రుణమాఫీ విషయంలో సాంకేతిక కారణాలు సాకుగా చూపి సగం మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. రైతు భరోసా ఎకరానికి 15000 ఇస్తామని 12000 కుదించి నేటి నేటికీ రెండు



ఎకరాల వరకు కూడా పూర్తిగా ఇవ్వలేక పోయారని విమర్శించారు. గ్రామాల్లో నేటికీ రేషన్ కార్డులు, ఇళ్లస్థలాలు ,ఇండ్లు లేక నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో సన్నధాన్యాన్ని తక్కువ ధరకు అమ్మి నేటికి కిట్నాలకు 500 రూపాయలు బోనస్ ఇవ్వకపోవడం దారుణం అని అన్నారు. ఉచిత బస్సు సౌకర్యం మీనహిస్తే మిగతా సంక్షేమ పథకాలు ఏవి అమలు కావడం లేదని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారం కోసం పార్టీ పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తుందని దీనికి అందరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, 3 టౌన్ కార్యదర్శి చిట్లంకి యాదగిరి, మండల కమిటీ సభ్యులు పన్నీర్ సత్యనారాయణ రెడ్డి, చెరుకు సత్యం, తీగల లింగయ్య, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, నారాయణ వీరారెడ్డి ,రెడ్డి మోహన్ రెడ్డి, మేకనబోయిన సైదమ్మ పల్సబిక్షం, నోముల ధనమూర్తి, లాజరు , మారం చంద్ర రెడ్డి, ఉయ్యాల పారిజాత తదితరులు పాల్గొన్నారు.

తండాలకు బస్సు నడిపించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి శ్రీనివాసచారి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



మండలంలోని పలు గిరిజన తండాలకు ఆర్టీసీ బస్సు నడిపించాలని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శ్రీనివాసచారి కోరారు. సోమవారం మండలంలోని వావిపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన పోరుబాట కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వావిళ్లపల్లి గ్రామంలో ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిలో స్థలాలు ఇవ్వాలని ఏండ్ల తరబడిగా అధికారులను కోరుతున్నా పట్టాలు ఇవ్వడం లేదన్నారు. ఎన్నికల ముందు వాగ్దానాలు ఇవ్వడం గెలిచాక మర్చిపోవడం చేస్తున్నారన్నారు. గ్రామంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలో సుమారు పది తండాలు,గ్రామంతో కలిపి 6వే ల మంది ఉంటారన్నారు.తండాలకు బస్సు సౌకర్యాలు లేక పోవడంతో వాయిలపెల్లి, మండల కేంద్రం రావడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.వెంటనే బస్సు సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రాథమిక హెల్త్ సెంటర్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలన్నారు. 24 గంటలు వైద్యం చేసే విధంగా ప్రభుత్వం డాక్టర్ ను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీలో కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల నరసింహ,శాఖ కార్యదర్శి కుక్కలు అంజయ్య,పొదిలి నరసింహ, చింతకాయల లింగస్వామి,చింతకాయల సత్తయ్య,ఎంపల్ల మారయ్య,చింతకాయల చిన్న నరసింహ,కోల పుల్లయ్య,జినుకల మహేష్, పర్సనబో అంజయ్య, బూడిది సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా నూతన అధ్యక్షులు అశోక్‌గౌడ్‌కు సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్



బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అధ్యక్షులు ఊట్కూరి అశోక్‌గౌడ్ సోమవారం జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా ఆయనను పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్యగౌడ్, చౌటుప్పల్ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన, చినుకని మల్లేశం, దాసోజు బిక్షమాచారి, కడారి అయిలయ్య, రాధారపు సత్తయ్య, మిర్యాల రవి, దిండు భాస్కర్, పబ్బు వంశీ, బుడ్డ సురేశ్, పర్నె సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

- రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్

నవతెలంగాణ-కోదాడ టౌన్



ప్రభుత్వం రైతాంగ సమస్యలు అన్నింటిని పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో రాష్ట్ర రైతుసంఘం ఇచ్చిన పిలుపుమేరకు రైతులతో కలిసి ధర్నా నిర్వహించి ఆర్డీవో సూర్యనారాయణకి వినతి పత్రం అందించి మాట్లాడారు. ప్రభుత్వం నేటి వరకు రెండు లక్షలకు పైగా ఉన్న రైతులకు అనేక కారణాల చేత రుణమాఫీ కానీ రైతులకు వెంటనే నిధులు మంజూరు చేసి రైతులందరి రుణాలు మాఫీ చేయాలన్నారు. ప్రస్తుత రబీ సీజన్లో రైతులు పండించిన సన్న రకం ధాన్యం హెచ్ఎంటి, సింట్లు రకం ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి బోనస్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, నాయకులు బత్తినేని హనుమంతరావు, పాపిరెడ్డి, మాతంగి ప్రసాద్, కమతం పుల్లయ్య మాతంగి గాంధీ, కొండ కోటేశ్వరరావు, లతీఫ్ రెహమాన్ జానీ తదితరులు పాల్గొన్నారు.

లిఫ్టులను బంద్ చేయడం సరికాదు

నవతెలంగాణ-మునగాల

వారబంధి నిబంధన పేరుతో నాగార్జునసాగర్ ఎడమ కాల్వపై వున్న ఎత్తిపోతల పథకాలను లష్కర్లతో సరైంది కాదని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొక్కిరేణి లిఫ్టు చైర్మెన్ మేదరమెట్ల వెంకటేశ్వరావు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నీటి పారుదల శాఖ అధికారులు తీసుకున్న నిర్ణయంతో లిఫ్టుల కింద పొలాలు ఎండిపోయో అవకాశం వుందన్నారు. ఇప్పటికే విద్యుత్ అంతరాయం. మోటార్ల రిపేర్లతో ఎత్తిపోతలు సక్రమంగా నడవటం లేదని చెప్పారు. దీంతో కాల్వ చివరి భూములకు నీరందటం లేదని తెలిపారు. తీరా పొలాలు పొట్ట ఈనే దశకు వచ్చే సమయంలో నీటి ఎద్దడి కలిగించటం తగదన్నారు. ఇప్పటికే రైతులు వరి పంటల పై వేలరూపాయల పెట్టుబడులు పెట్టారని గుర్తుచేశారు. రైతాంగానికి నీరందించి నష్టపోకుండా చూడాలని సూచించారు. వెంటనే ఎన్నెస్పీ అధికారులు జోక్యం చేసుకొని ఎత్తిపోతలను యధావిధిగా నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

చేయూత పంపిణీ కేంద్రాలను పెంచాలని వినతి

నవతెలంగాణ-నకిరేకల్



ప్రభుత్వం ప్రతినెల అందించే చేయూత పెన్షన్ పంపిణీ కేంద్రాలను పెంచాలని వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, చేనేత, గీత కార్మిక పెన్షన్ దారులు సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిరేకల్ పట్టణంలో సుమారు 3000 పైచిలుకు మందికి పట్టణంలోని మార్కెట్ రోడ్డులో ఉన్న పోస్ట్ ఆఫీస్ వద్ద పింఛన్లను పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. ఒకే కేంద్రం వద్ద వేలాది మందికి పింఛన్లు పంపిణీ చేయడం వల్ల వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా పంపిణీ కేంద్రం వద్ద తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పింఛన్ దారులకు ఇబ్బందులు లేకుండా తాటికల్ రోడ్డు లేదా మునిసిపల్ కార్యాలయం వద్ద, స్టేడియం లేదా రహమతు నగర్ మసీదు వద్ద, చీమల గడ్డ వ్యవసాయ సహకార సంఘ కార్యాలయం వద్ద చేయూత పెన్షన్ చెల్లింపు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో పెన్షన్ దారుల ప్రతినిధులు వంటేపాక అంబేద్కర్, పొడిచేటి దొడ్డయ్య గౌడ్, సిహెచ్ అనంత రాములు, కొడదల కర్ణాకర్, చెరుకు సతీష్, ఎస్ లింగయ్య, యశోద, రాములు తదితరులున్నారు.

బుసిరెడ్డి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-పెద్దవూర

నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, గుర్రంపోడు మండలం, పోచంపల్లి గ్రామ కమిటీ వారి ఆహ్వానం మేరకు శ్రీ స్తంభాల లక్ష్మీ నరసింహ స్వామి వారి జాతర సందర్భంగా సోమవారం ముఖ్య అతిథిగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా మాట్లాడుతూ పోచంపల్లి గ్రామంలో గ్రామస్తులు, భక్తులు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జాతర చేయడం సంతోషమని అన్నారు స్వామి వారి దివ్య రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బుసిరెడ్డి పాడు రంగారెడ్డి ని ఆలయ కమిటీ సభ్యులు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,పోచంపల్లి మాజీ సర్పంచ్లు గుత్తా తిరుమల్ రెడ్డి, కాసర్ల ధర్మయ్య,వెన్న భూపాల్ రెడ్డి,సోమ రాములు,గుండెబోయిన సత్యనారాయణ,పూలసత్యనారాయణగుండె బోయిన రాములు, మాజీ ఉప సర్పంచ్ కుంభం ప్రశాంత్ రెడ్డి,మర్రిపెద్ది పృథ్వీ రెడ్డి,కుంభం యాదయ్య,మర్రిపెద్ది నర్సిరెడ్డి,తేలుకుంట్ల కుర్మాల్ రెడ్డి,తేలుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి,పూల సైదులు ముదిరాజ్,భరిశెట్టి రాజు, బొడ్డు నర్సి,వెన్న నాగేష్ రెడ్డి, మణిపాల్ రెడ్డి, రామ్,శ్యాం, వంశీ, మర్రిపెద్ది సత్తి రెడ్డి,తంగేళ్ళ మహేందర్ రెడ్డి,గజ్జల శివారెడ్డి,వంగాల భాస్కర్ రెడ్డి,పోలోజు రమేష్ చారి,గజ్జల నాగార్జున రెడ్డి,వైడిఆర్ బిపిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్,ఇస్రం లింగస్వామి,అబ్దుల్ కరీం మరియు పోచంపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అలుపెరుగని నిత్య కూలీ మృతి

నవతెలంగాణ-రామన్నపేట



ఆయన నిరంతర శ్రామికుడు, నిత్యకూలీ ప్రతిరోజు ఏదో ఒక కూలి పని చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొచ్చేవాడు. వ్యవసాయ క్షేత్రంలో ఏ కూలి పని అప్పచెప్పిన ఆ పని పూర్తయ్యేంతవరకు విశ్రమించేవారు కాదు. ఆయన పని పట్ల రైతులందరూ సంతృప్తితో ఉండేవారు. ఆయనే దైవ ఆరాధకుడు బొడ్డు చంద్రయ్య అనారోగ్యంతో ఆదివారం సాయంత్రం మృతి చెందారు. ఆయన మృతి పట్ల రామన్నపేట పట్టణానికి చెందిన పలువురు నాయకులు, రైతులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు గరిక సత్యనారాయణ నివాళులర్పించి 5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్ కే చాంద్ చంద్రయ్య భౌతిక కాయని సందర్శించి, పూలమాల చేసి నివాళు లర్పించారు. చంద్రయ్య కూతురు జ్యోతికి ఆర్థిక సహాయం అందజేశారు. నివాళు లర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొడ్డు సురేందర్ రావు, బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు నకిరేకంటి మొగులయ్య, బొడ్డు శంకరయ్య, మార్కెట్



కమిటీ మాజీ వైస్ చైర్మన్ బందెల రాములు, వివిధ పార్టీల నాయకులు గాదె నరేందర్, కొమ్ము శేఖర్, బొడ్డు వెంకటేశం, స్వామి, భీంపాక విజయ్, మల్లేశం, రాములు, రైతులు, కూలీలు తదితరులు ఉన్నారు.

స్థానిక సంస్థల్లో పోటీకి సిద్దమవ్వాలి

నవతెలంగాణ-డిండి

స్థానిక సంస్థలు సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు మండలంలోని ఆయా గ్రామాల్లో సీపీఐ నాయకులు, కార్యకర్తలు సిద్ధమవ్వాలని సీపీఐ జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చి రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రహమంతాపూర్ గ్రామంలో సీపీఐ గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన సీపీఐ జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి.మైనోద్దీన్ లు మాట్లాడుతూ...రహమంతాపూర్‌లో పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు ఎప్పుడూ నాయకత్వం అండగా ఉంటుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ ఇచ్చే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ తప్పక పాల్గొలన్నారు. పార్టీ లో పనిచేస్తున్న వారందరూ తప్పనిసరిగా సభ్యత్వం పొందాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమం కోసం హక్కులకోసం ఉదమిస్తున్న కమ్యూనిస్టుపార్టీని ప్రజలు స్థానిక సంస్థల్లో ఆశీర్వదించాలని, ప్రజల పక్షాన నిలబడి కొట్లాడే కమ్యూనిస్టులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి సోమిడి శ్రీనయ్య, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం సీపీఐ రహమంతాపూర్ నూతన గ్రామ శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శాఖ కార్యదర్శిగా సోమిడి శివ, సహాయ కార్యదర్శులుగా తోటపల్లి బాలస్వామి, ఎలిమినేటి నాగరాజు, సభ్యులను ఎన్నుకున్నారు.

పట్టా భూముల్లో ఇండ్లు నిర్మించుకునే అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని చందుపట్ల గ్రామంలో నిరుపేదలకు ఇచ్చిన పట్టా భూములలో ఇండ్లు నిర్మించుకునే విధంగా అవకాశం కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని చందుపట్ల గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ప్రజా పోరు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో నెలకొని ఉన్న పలు సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 2006లో సర్వేనెంబర్ 570లో సుమారు 70 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి మూడు సెంట్లు చొప్పున ఇంటి నిర్మాణం కోసం ప్లాట్ లను కేటాయించి పట్టాల పంపిణీ జరిగిందన్నారు. అందులో కొంతమంది ఇండ్ల నిర్మాణం చేసుకొని నివాసం ఉంటున్నారు కొన్ని సంవత్సరాలు గడిచిన తర్వాత మరికొంతమంది తమకు కేటాయించిన స్థలంలో ఇంటి నిర్మాణాలు చేస్తుండగా గ్రామపంచాయతీ అధికారులు అడ్డగించి ఇంటి నిర్మాణాలను చేయకుండా నిలిపివేశారని పేర్కొన్నారు. దీంతో ఆ స్థలాలలో కంప చెట్లు విపరీతంగా పెరిగినాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు పేదలకు పంపిణీ చేసిన స్థలాలలో వారు ఇండ్లను నిర్మించుకునే విధంగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వంటిపాక వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు జిల్లా ఉపేందర్, శాఖ కార్యదర్శి సాబాదు భిక్షం రెడ్డి, మర్రి వెంకటయ్య, జిల్లా రాములు, గంట అంజయ్య, జిల్లా శ్రీరాములు పాల్గొన్నారు.

మాజీ మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్ కుమార్ మృతి

నవతెలంగాణ-హుజూర్ నగర్



మాజీ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ లీడర్ కస్తాల శ్రావణ్ కుమార్ సోమవారం సాయంత్రం పట్టణంలోని కోర్టు సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడ్డారు. మెరుగైన వైద్య చికిత్స కోసం ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యలోనే చనిపోయారు. శ్రావణ్ మృతికి భారీ నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పలువురు పార్టీల నాయకులు సంతాపం తెలియజేశారు.

ప్రజాపాలనలో గ్రామాలభివృద్ధి

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

గత ప్రభుత్వ పాలనలో జరగనిఅభివృద్ధి ప్రజాపాలన ప్రభుత్వంలో జరుగుతున్నాయని భువనగిరి శాసనసభ్యులు కుంభం కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం పోచంపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పర్యటించి శంకుస్థాపనలు చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ. గ్రామాల్లో 11 కోట్ల 60లక్షల రూపాయలతో రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం పురపాలక పట్టణ కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హాల్‌లో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ 47 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. పోచంపల్లి చెరువు 10 కోట్ల రూపాయలతో త్వరలో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని ప్రజా ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ద్వారా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేవిదంగా కృషి చేస్తున్నామని తెలిపారు. పోచంపల్లిలో బ్రిడ్జిల నిర్మాణానికి పెద్దపీట వేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాల మాటలు ప్రజలు ఎవరు నమ్మవద్దని త్వరలోనే రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు లాంటి పథకాలను అర్హులందరికీ అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేశం తడక వెంకటేశం పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి సామ మధుసూదన్ రెడ్డి కళ్లెం రాఘవరెడ్డిచేనేత ట్రై అండ్ డై గౌరవాధ్యక్షుడు కర్నాటి బాలరాజు కళ్లెం రాఘవరెడ్డి కొట్టం కరుణాకర్ రెడ్డి ఆర్ల వెంకటేశం ఇన్చార్జి తాసిల్దార్ నాగేశ్వరరావు ఆర్ ఐ వెంకట్ రెడ్డి సంబంధిత అధికారులు పార్టీ కార్యకర్తలు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్లో యువజన కమిషన్‌ను ఏర్పాటు చేయాలి

- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్

నవతెలంగాణ-అడ్డగూడూరు



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వం యువజన కమిషన్‌ను ఏర్పాటు చేసి రూ.1000కోట్ల గ్రాంట్‌ను మంజూరు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్ అన్నారు. సోమవారం అఖిల భారత యువజన సమాఖ్య అడ్డగూడూర్ మండల విస్తృత స్థాయి సమావేశం బెల్లి శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రచారార్భాటాలకు ఇస్తున్న ప్రాధాన్యత ఉద్యోగాల భర్తీపై లేదన్న విమర్శలు వస్తున్నాయన్నారు. ఏడాదిలో 55,143 ఉద్యోగాలను మాత్రమే రేవంత్ ప్రభుత్వం భర్తీ చేసిందని, రాష్ట్రంలో 1,91,126 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పీఆర్సీ కమిటీ నివేదిక ఇచ్చిందన్నారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో 1.32 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని గత ప్రభుత్వం ప్రకటించింది. కానీ 40 వేల ఉద్యోగాల భర్తీకి మాత్రమే నోటిఫికేషన్ల విడుదలయ్యాయన్నారు. అనంతరం భగత్ సింగ్ 94 వ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోస్టరావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎండీ నహీమ్, జిల్లా కోశాధికారి మొగుళ్ల శేఖర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి రేపాక శ్రీనివాస్, సుంకరబోయిన విజయ్, చేడె నగేష్, చేడె శ్రావణ్, చేడె కిశోర్, చల్ల శివ కుమార్, జటింగ్ గణేష్, కుంభం సంతోష్, బాషబోయిన మల్లేష్ వడ్డెపల్లి రవి, చిప్పలపల్లి మొగులయ్య,దొండ శివ, నవీన్ పాల్గొన్నారు.

మూసీ నుంచి లిఫ్ట్ ద్వారా చెరువులు నింపాలి

నవతెలంగాణ-కేతపల్లి



మూసి ప్రాజెక్టు నుండి లిఫ్ట్ ద్వారా చెరువులు కుంటలు నింపాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు డిమాండ్ చేశారు. కేతేపల్లి మండలం లోని కొండ కింది గూడెం గ్రామంలో సిపిఐ ఎం ప్రజా సమస్యలపై పోరుబాట లో భాగంగా సోమవారం ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. బొజ్జ చిన్న వెంకులు మాట్లాడుతూ మండలంలో మూసి కుడి కాలువ ద్వారా కొంత భాగం సేద్యం అవుతున్న కుడికాలువకు పై భాగంలో ఉన్నటువంటి గ్రామాలు గుడివాడ ఇనుపాముల బండ పాలెం కొండకింది గూడెం గ్రామాల్లో వర్షాకాలం పోయిందంటే చాలు సాగు నీటి సమస్య వస్తా ఉంది అని అన్నారు.ఈ గ్రామాలలోని సుమారు 20 కుంటలు , చెరువులను మూసి వద్ద లిఫ్టు ఏర్పాటు చేసి చెరువులు కుంటలను నింపాలి అని అన్నారు. వర్షాకాల సమయంలో మాత్రమే ఈ గ్రామాల్లోని చెరువుల కుంటల్లో నీరు ఉంటుందని చెప్పారు. నీటి ఎద్దడి ఏర్పడి రైతులకు బోర్లు బావుల్లో నీరు లేక చాలామంది రైతులు పంటల సాగుకు సరిపడ నీరు అందక పంటలు ఎండిపోయి నష్టపోతున్నారు అని అన్నారు.కావున ప్రభుత్వం వెంటనే స్పందించి మూసి పై లిఫ్ట్ ఏర్పాటు చేసి గ్రామాల్లో చెరువులు కుంటలు కుంటలు నింపాలి అని డిమాండ్ చేశారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ఇండ్ల మధ్యనే మురికినీరు నిల్వ ఉండి ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారు అని చెప్పారు.ఈ సమస్యను పరిష్కరించేంతవరకు సిపిఐఎం పోరుబాట చేపడుతుందని సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటంలో మండలంలోని ప్రజలందరూ కలిసి రావాలనిఈ సందర్భంగా పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య మండల నాయకులు వంగూరి వెంకన్న అల్లి ప్రభాకర్ పాల్వాయి కేశవులు మల్లయ్య శ్రీను పాల్గొన్నారు.

కృతజ్ఞతలు తెలిపిన చేనేత కార్మికులు, పద్మశాలీలు

నవతెలంగాణ-చండూరు

సీఎం రేవంత్ రెడ్డి చేనేత కార్మికులకు రూ. లక్ష రుణమాఫీ ప్రకటించి జీవో విడుదల చేసిన సందర్భంగా చండూరులో కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మార్కండేశ్వర స్వామి దేవాలయంలో కృతజ్ఞత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం చండూరు పట్టణ అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య మాట్లాడుతూ పార్టీలకతీతంగా పద్మశాలీలందరూ సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ చేనేత కార్మికులకు, పద్మశాలీలకు తాను అన్ని విధాల అండగా ఉంటానని స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్ని విధాల కృషి చేస్తున్నారని తెలిపారు. పద్మశాలీయుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. లక్ష విరాళాలని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, గౌరవ సలహాదారుడు కోడి గిరి బాబు, కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు జూలూరు వెంకటేశం, పట్టణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు పున్న ధర్మేందర్, ఉభయ దేవాలయాల చైర్మన్ రావిరాల నగేష్, పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, చిట్టిప్రోలు వెంకటేశం, సంగెపు మల్లేష్, బొల్ల జనార్ధన్, సంగెపు శ్రీనివాసులు, తిరందాసు ఆంజనేయులు, సిపిఎస్ ఫౌండర్ చైర్మన్ రాపోలు ప్రభాకర్, చైర్మన్ చెరుపల్లి కృష్ణ, కర్నాటి శ్రీను, యువజన సంఘం అధ్యక్షుడు గంజి గంగాధర్, పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) పోరుబాట

నవతెలంగాణ-పాలకీడు

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12 నుండి 30 వరకు పోరుబాట నిర్వహించనున్నామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ అన్నారు. సోమవారం సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం మండల కేంద్రంలో గుర్రం ధనమూర్తి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి పింఛన్లు ,రేషన్ కార్డులు,ధరణి సమస్యలు, కళ్యాణ లక్ష్మి పెంపు, తదితర సమస్యలతో పాటు గ్రామ ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య డ్రైనేజీ సమస్య ఇతరత్రా సమస్యల్ని తెలుసుకొని వాటి పరిష్కారం కోసం సంబంధిత కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించనున్నామని, రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. ఆరు గ్యారెంటీల అమలుపై దాటవేత ధోరణితో వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్,మాతంగి ఏసురత్నం, ఆర్లపూడి వీరభద్రం,దిద్దకుంట్ల పురుషోత్తం,నన్నేపొంగ రమేష్, ఎర్రెడ్ల మల్లారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం మండల అధ్యక్షునిగా వెంకటయ్య, కార్యదర్శిగా పద్మ

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల అధ్యక్షునిగా గువ్వల వెంకటయ్య, కార్యదర్శిగా ఎర్రబోతు పద్మ ఎన్నికైనారు. సోమవారం స్థానికంగ జరిగిన ఆ సంఘం మండల మహాసభ లో ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పక్షాన నిలబడి రైతులు ఎదుర్కొట్టినటువంటి సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి సమస్యలు పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తామన్నారు. వీరితో పాటు రైతు సంఘం ఉపాధ్యక్షులుగా బంటు బుచ్చయ్య సహాయ కార్యదర్శిగా కొమ్మరాజుల కృష్ణమ్మ కోశాధికారిగా రామయ్య మరో నలుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పరామర్శ

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

తిరుమలగిరి సాగర్ మండలం ఎల్లాపురం తండాకు చెందిన కొర్ర భీమ్లా నాయక్ అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబాన్ని ,ఎల్లాపురం మాజీ సర్పంచ్ మండల చంద్రయ్య భార్య సైదమ్మ ఇటీవల మరణించారు. ఆమె చిత్ర పటానికి నివాళులర్పించారు .వారి కుటుంబ సభ్యులు మండల గోవిందులను మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటామని, కుటుంబ సభ్యులుగా చూసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శాగం పెద్దిరెడ్డి, హాలియా మార్కెట్ వైస్ చైర్మన్ కాలసాని చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేరావత్ ముని నాయక్, కోర్ర శంకర్ నాయక్, కుర్ర విజయ్ నాయక్, బద్దల వెంకన్న, కుర్ర నాగ నాయక్ ,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం ఎంపిక పట్ల హర్షం

నవతెలంగాణ-మర్రిగూడ

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా బడుగు బలహీన వర్గాలకు చెందిన సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఎంపిక పట్ల మండలంలోని లెంకలపల్లి గ్రామానికి చెందిన సిపిఐ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం గ్రామ చౌరస్తాలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకుని,సత్యం ఎంపిక పట్ల కాంగ్రెస్ అధిష్టానానికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి,గ్రామ శాఖ కార్యదర్శి జక్కల అంజయ్య,కర్నాటి శేఖర్,ఏర్పుల సంజీవ,దాసరి మల్లయ్య, అశోకు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-మర్రిగూడ

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల విద్యా శాఖ ఆధ్వర్యంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ,గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్,యూనివర్సల్ లేర్నర్స్ రిసోర్స్ ఫౌండేషన్ సౌజన్యంతో సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మహిళా ఉపాధ్యాయులకు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందజేస్తూ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మున్నయ్య,ఎంఈఓ బిట్టు శ్రీనివాస్,ఎంపీ ఓ రవికుమార్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కళా శ్రీనివాస్,శారద,మాలతి దాతలు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి,రాధిక దంపతులు,రాఘవేంద్ర యు ఎల్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఉదావత్ లచ్చిరాం, ఉపాధ్యాయ సంఘాల నాయకులు,పాల్వాయి వెంకటరెడ్డి,మాస బాలరాజు,నాగవరం శ్రీనివాస్ రావు,కృష్ణయ్య,శ్రీరమణ, శ్రీశైలం,విట్టల్,రమేష్,గ్యార వెంకటయ్య,బాలాజీ రాథోడ్,సభావత్ వెంకట్ కుమార్ నాయక్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శ్రీనివాసరావు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ధూళిపాల శ్రీనివాసరావును నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్ సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండా దేవయ్య పటేల్ మాట్లాడుతూ దూళిపాల శ్రీనివాసరావు పట్టణ స్థాయిలో జిల్లా స్థాయిలో పనిచేసినందుకు గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. అందువలన రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మున్నూరు కాపు సంఘానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. మున్నూరు కాపు కార్పొరేషన్కు మూడు వేల రూపాయల బడ్జెట్ ను కేటాయించాలన్నారు రాష్ట్రంలో 40 లక్షల మంది మున్నూరు కాపులు ఉండగా 13 లక్షల ఉన్నట్లే ప్రభుత్వం చూపటం సరి అయింది కాదన్నారు నూతనంగా నియమించిన ధూళిపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాజీనేని రాజేందర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వరరావు ఆర్వీ మహేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఎల్ఎన్ పర్యటన

నవతెలంగాణ-పెనపహాడ్

రాష్ట్రవ్యాప్తంగా ఎఫ్ఎల్ఎన్ ఫౌండేషన్ ఫౌండేషన్ లెటర్ సి న్యూమరసి పునాది అక్షరాస్యత సంఖ్య జ్ఞానంలో భాగంగా పెన్‌పహాడ్ మండలంలోని సింగారెడ్డిపాలెం ఎంపీపీ ఎస్, పెద్దగారకుంట తండా ఎంపీపీ ఎస్ ఫీల్డ్ ఇన్వెస్టిగేషన్ సర్వేలో భాగంగా మూడు రోజుల ప్రోగ్రాంలో భాగంగా మొదటి రోజైన తెలుగు విద్యా ప్రమాణాలను విద్యార్థుల వారిగా పరిశీలించడం జరిగింది. 1వ తరగతి నుండి 5వ తరగతి క్లాసులు బోధనభ్యాసం బోధన సామాగ్రితో క్లాసులో ఆకర్షణీయంగా పిల్లలను అందులో భాగస్వామ్యం అయ్యేటట్లు చేసి వారి విద్యా ప్రమాణాలు సరళ పదాలు గుణింత పదాలు కథలను విద్యార్థులను చదివించడం జరిగింది. అట్లాగే అనాజిపురం మోడల్ స్కూల్ నందు సిక్స్ క్లాస్ అడ్మిషన్స్ కొరకు మోడల్ స్కూల్ సిబ్బంది మండలంలోని వివిధ పాఠశాలల్లో తిరిగి విద్యార్థుల అడ్మిషన్లు కోరడమైనది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు. పెద్ద గ్యారకుంట తండా హెచ్ఎం రాంజీ ఫౌండేషన్ తరపున పరిశీలకు వచ్చిన మేఘ శ్యామ్, సర్వీస్ పర్సన్ ధర్మావత్ సోని మోడల్ స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట పట్టణ కేంద్రానికి చెందిన షాపురం యాదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబనికి జై శ్రీరాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెలమపల్లి లక్ష్మన్ ,సంగం మధు, ఎక్కలదేవి శ్రీహరి, కొన్ని విజయ్, కోయ మధు, సిరిపంగా నర్సింలు, రవి, రమేష్ కాలనీ వాసులు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అద్దంకి దయాకర్‌ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల హర్షం

నవతెలంగాణ-తిరుమలగిరి

మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, కాంగ్రెస్‌కి విధేయులు, రాహుల్ గాంధీ అత్యున్నత సన్నిహితుడు, సామాజిక ఉద్యమ నేత మన ప్రియతమ నాయకులు అద్దంకి దయాకర్ ను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించినందుకు సోమవారం నామినేషన్ వేసినందుకు తిరుమలగిరి మండల మాల మహానాడు తరపున మండల అధ్యక్షులు గంట సందీప్ కాంగ్రెస్ పార్టీకి నాయకులకు వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పది సంవత్సరాలు ప్రతిపక్ష పార్టీలు ఎన్ని ఉన్నా, ఎక్కడ వెనుకడుగు వేయకుండా, ఏ మాత్రం భయపడకుండా, తన సొంత ఆలోచనలతో గర్జించి, సింహముల తన మాటలని 10 సంవత్సరాలు గర్జించిన వ్యక్తి దయాకర్ అన్నారు.అభయ హస్తంలో అలు పెరగని పోరాట యోధుడు ఆయనకు సాటి ఎవరూ లేరు చెప్పడానికి ఒక నిదర్శనం అన్నారు. ఒక రాజకీయ పదవిని పొందడం తెలంగాణ మాల మహానాడు ప్రజలకు చాలా గర్వకారణం అని అన్నారు

ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచింది

నవతెలంగాణ-నేరేడుచర్ల

ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచిందని ప్రముఖ న్యాయవాది చిత్ర విశ్వనాథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన నేరేడుచర్ల లోని విలేకరులతో మాట్లాడుతూ 2018 సం.లో కోటి రూపాయలు సుపారీ ఇచ్చి మారుతిరావు తన కూతురుని ప్రేమించి పెళ్లి చేసుకున్న తన అల్లుడు అయిన ప్రణయ్ ను హత్యగావించాడని, పెరుమాండ్ల ప్రణయ్ హత్య కేసులో నల్గొండ జిల్లా ఎస్సీ, ఎస్టీ సేషన్స్ కోర్టు ఒకరికి ఉరిశిక్ష మరో ఆరుగురికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పు ను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ తీర్పుతో కుల దురహంకారులకు కనువిప్పు కలగాలన్నారు.కుల దురహంకారులను పౌర సమాజం రాష్ట్రంలో,దేశంలో వెలి వేయాలన్నారు. పోలీసులు అమృత కుటుంబానికి పూర్తిస్థాయి రక్షణ కల్పించ వలసిన అవసరం ఉన్నదన్నారు.ఈ పోరాటంలో న్యాయం వైపు బాధితుల తరపున నిలబడ్డ న్యాయవాదులకు, పోలీస్ అధికారులకు, మొదటినుండి సంఘీభావం తెలియజేసిన ప్రజా సంఘాల కు మద్దతు ఇచ్చిన రాజకీయ పార్టీలకు, యావత్ సమాజానికి అభినందనలుతెలిపారు.

ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని తొండ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఘనంగా స్వ పరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని, జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైనదని విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాని సాధన కోసం కృషి చేయాలని, జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు కోరారు.స్వ పరిపాలన దినోత్సవం లో భాగంగా ఎమ్మెల్యేగా ఆర్. మనోజ్, కలెక్టర్ గా ఎల్. తేజస్విని, ఎమ్మార్వో గా డి.శ్రీజ, ఎంపీపీ గా వై. యశ్వంత్, ఎంఈఓ గా బి.యశ్వంత్ హెచ్ఎం గా జి.సన్నీ పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి. మురళి, బి.మంగతాయి, ఆర్. శ్రీనివాస్, ఎస్కే జానీ బేగం, బి.చైతన్య, జె.సంధ్య తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

గుట్టలో సావిత్రిబాయి ఫూలే వర్థంతి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

చదువుల తల్లి సావిత్రిబాయి ఫూలే 128 వర్థంతిని సోమవారం బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు కళ్లెం కృష్ణ, మండల అధ్యక్షుడు పాకాలపాటి రాజు నాయకులు కళ్లేపల్లి మహేందర్, పేరబోయిన పెంటయ్య, అరె పుష్ప ,రఘు ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-తిరుమలగిరి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని తిరుమలగిరి మండల పరిధిలోని మోడల్ స్కూల్ ఆనంతారం లో గల ఉపాధ్యాయిని లను మరియు మధ్యాహ్న భోజన మహిళా కార్మికులను మరియు హాస్టల్ వార్డెన్, కుకింగ్ మహిళా సిబ్బంది అందర్నీ ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ తో పాటు ఉపాధ్యాయులందరూ ఘనంగా శాలువాలతో సన్మానించి మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ మహిళ యొక్క గొప్పతనాన్ని, మహిళా సాధికారత గురించి మరియు మొదటి గురువు తల్లి అని, ఆకాశమే హద్దుగా అన్ని రంగాలలో మహిళలందరూ శరవేగంగా ముందున్నారని, స్త్రీ శక్తి అసాధారణమైనదని, స్త్రీ యొక్క గొప్పతనాన్ని తెలుసుకొని వారిని గౌరవించాలని, పూజించాలని దేవతకి ప్రతిరూపమే స్త్రీ అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-చిలుకూరు

700 సంవత్సరాల చరిత్ర గలిగిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి గొప్ప చరిత్ర ఉన్నదని శ్రీ తడకమల్ల సీతారామచంద్రస్వామి అనువంశికులు సుభద్రాదేవి రఘు వారము అన్నారు. సోమవారం మండలంలోని బేతవోలు గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి అనువంశికులు పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. 700 సంవత్సరాల క్రితం తమ ముత్తాత తడకమళ్ళ సీతారామచంద్రస్వామి పునర్‌నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం దేవాలయం శిథిలావస్థకు చేరడంతో గ్రామా పెద్దల సహాయ సహకారాలతో మళ్లీ పున నిర్మాణం చేసుకోవడం గొప్ప విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ప్రగడ హనుమంతరావు, సభ్యులు రమేష్ బాబు శ్రీనివాసరావు విజయలక్ష్మి మంత్రి ప్రగడ శశిధర్ దేవదాయ ఈవో మృత్యుంజయ శాస్త్రి, గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

శ్రీ రాజరాజేశ్వర గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్ సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పుణ్యక్షేత్రంలో శ్రీ రాజ రాజేశ్వర గౌడ్ చారిటబుల్ ట్రస్ట్‌ని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పద్మశాలి మహాసభకు తరలిన ప్రజలు

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలం నుండి హైదరాబాద్లో జరుగుతున్న పద్మశాలి మహాసభలకు ఆదివారం భారీగా తరలి వెళ్లారు. ఐదు ప్రత్యేక బస్సులలో వారు వెళ్లారు. అంతకుముందు గ్రామాలలో ప్రదర్శన నిర్వహించారు. పద్మశాలీల ఐక్యత, సమస్యల పరిష్కారం కోసం ఇలాంటి మహాసభలు దోహద పడతాయని బేగంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ భోగ హరినాథ్ తెలిపారు.

సావిత్రి బాయి పూలే వర్ధంతి

నవతెలంగాణ-కోదాడ టౌన్

కోదాడ పట్టణంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 129వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ నయీమ్ మాట్లాడుతూ సమాజంలో అసమానతలపై, సాంఘిక దురాచారాలపై, అలుపెరుగని పోరాటం చేసి, వంటింటికే పరిమితమైన మహిళలకు చదువులు నేర్పించి సమాజంలో తలెత్తుకొని బతికేలా వారిలో చైతన్యం నింపిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ మేదర లలిత, మామిడి రామారావు, అలవాల వెంకట్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంగిశెట్టి గోపాల్, కర్ల సుందర్ బాబు, చింతల లింగయ్య, షేక్ ఆదామ్, కాసాని మల్లయ్య, చలిగంటి వెంకట్, చీమ శ్రీనివాసరావు, బచ్చలకూరి నాగరాజు, మాదాల ఉపేందర్, సోమపంగు నాగరాజు,గొర్రె రాజేష్, బొర్రావంశీ, పంది శంకర్, వేముల వీరబాబు, రెడ్డెబోయిన నరేష్ యాదవ్, వెలిశాల పురుషోత్తమ్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగింపు

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని రేణిగుంట గ్రామ పరిధిలోని శ్రీగిరి సంకల్ప సిద్ధిశ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం మహా పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిసాయి. ఆరు రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా సాంప్రదాయబద్ధంగా వార్షిక బ్రహ్మోత్సవాలను ఆలయ ట్రస్ట్ సభ్యులు వట్టం రాఘవేందర్, కూర బద్రీనాథ్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డి, శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు నిర్వహించారు. వైదిక కార్యక్రమ నిర్వాహకులు మంగళగిరి నవీన్ ఆచార్యుల బృందం ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారు.

ఘనంగా సంగీత నృత్య సాంస్కృతిక కార్యక్రమాలు..

శ్రీగిరి సంకల్ప సిద్ది శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ వాగ్దేవి వాద్య సంగీత నృత్య సాంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో ఫౌండర్ ఆర్గనైజర్ బి నాగేందర్ యాదవ్ శంకర్‌పల్లి వారి ఆధ్వర్యంలో కూచిపూడి ,భరతనాట్యం, తదితర ప్రోగ్రామ్స్ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, ఇతర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

'ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండల పరిధిలోని ఎంపీపీఎస్ బొడ్డుగూడెం గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషించారు, డిఈఒగా అలెక్స్, ఎంఈఓగా జెస్మిత, హెచ్ఎంగా కుందన, ఏపిపిసి చైర్మన్ నికిత, ఉపాధ్యాయులుగా సాక్షిత, సెయింట్ పాల్,అలెక్సియా పాత్ర పోషించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొడిశాల నాగరాజు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని, ఇలానే జీవితంలో ఉన్నతమైన ఉపాధ్యాయులు గా ఎదగాలని చెప్పడం జరిగింది. ఉపాధ్యాయులు పొన్నాల శేఖర్, ఏపిపిసి చైర్మన్ కొమ్ము దేవేంద్ర శ్రీను, మాజీ ఎస్ఎంసి చైర్మన్ బాలరాజు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన తల్లి, బిడ్డలు కట్టంగూరు సోమమ్మ, రాములమ్మ అనారోగ్యంతో కుటుంబం గడవని పరిస్థితిలో ఉన్నందున ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ విషయం తెలుసుకుని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 25 కేజీల బియ్యంతో పాటు 14 రకాల నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సామజిక కార్యకర్త వేముల సైదులు, మంద మనోజ్, సింగారం శ్రీనివాసులు, అనసూర్య, భవ్య శ్రీ, పూజా, గుండు శంకరమ్మ, చిల్లా మధురవేణి, పారిజాత, ప్రేమలత తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్నగర్ పట్టణ పరిధిలోని అంగన్వాడీ కేంద్రం-5లో పనిచేస్తున్న గుంటి ఉమా, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలై ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. హుజూర్నగర్ సెక్టార్ పరిధిలోని 22 మంది ఆయాలు, ఒకరోజు వేతనం, అంగన్వాడి కేంద్రం ఐదు టీజర్ ఆకుల రజిని 15 రోజుల వేతనం మొత్తం 22 వేల రూపాయలు గుంటి ఉమకు వైద్య ఖర్చులు నిమిత్తం చికిత్స పొందుతున్న ఉస్మానియా ఆసుపత్రిలో కలసి అందజేశారు ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ఆకుల రాము తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి చెరువుకు కాలువల ద్వారా నిరందించాలి

నవతెలంగాణ-రాజపేట

మండలం సింగారం రెవెన్యూ పరిధిలోని రెడ్డి చెరువుకి కాలువ ద్వారా గాని, పైప్‌లైన్ ద్వారా నీరు అందిస్తే నాలుగు గ్రామాల పరిధిలోని గ్రౌండ్ వాటర్ పెరిగి పొలాలు పారే అవకాశం ఉంటుందని రైతు సంఘం నాయకులు గుర్రాల నరేష్ వివరించారు. సోమవారం ఆయన వివరాలు చెబుతూ కొత్తజాల, పాతజాల ,కురారం ఇలా కొలనుపాక వరకు వాగు వివిధ గ్రామాలకు గొలుసుకట్టు చెరువులుగా ఉన్నాయని, రెడ్డిచెరును అభివృద్ధి చేస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. పాలకులు ఈ విషయాన్ని గ్రహించాలన్నారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పందించి సాగు నీరు వచ్చే విధంగా చేస్తారని ఆశిస్తూ ఉన్నామన్నారు.

మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

నవతెలంగాణ-రాజాపేట

ఇటీవల రాజపేట గ్రామ కొత్తకాలనిలో మరణించిన షాపూరి యాదమ్మ కుటుంభానికి స్వాతీ చికెన్ సెంటర్ కేదారి గౌడ్ సోమవారం 50 కిలోల బియ్యం అందజేయగా కార్యక్రమంలో మిత్రులు గోలకొండ భిక్షపతి, నెమిలే రమేష్, ప్రశాంత్, పిండికూర మహేశ్, డప్పు రాజు, గొల్లేన ప్రవీణ్, చెరుకు కరుణాకర్, రంగళ్ళ శ్రీనివాస్, ప్రసాద్, ప్రవీణ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. రాజపేటలోని అంబేత్కర్ నగర్ కాలనిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన దాడి సాయిలు కుటుంభానికి స్వాతీ చికెన్ సెంటర్ నెమీల కేదారి గౌడ్ గారు 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో మీత్రులు కూతురు లింగం, శ్రీరాముల ప్రశాంత్, కొత్త కనకయ్య, ఏర్రగోకుల లక్షమయ్య, చింతల కృష్ణ, ఏర్రగోకుల వినోద్, గుర్రం శ్రావణ్, కొత్త సదానందం, గౌటే రాజు, కూతురు యాదగిరి, ధార బాగాయ్య, గిరక పోషయ్య, నెమీల రమేష్, గొల్లెన ప్రశాంత్, చెరుకు కర్నకర్, నరసింగం సాయి, పిండికూర మహేష్, గొల్లేన ప్రవీణ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కలెక్టర్ కార్యాలయం ఎదుటధర్నా

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక, కార్పొరేటర్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలకు నిరసనగా సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయం ముందు సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి కొల్లూరి రాజయ్య అధ్యక్షత వాయించగా ఎస్.కె.ఎం నాయకులు మాటూరి బాలరాజు, మామిడాల బిక్షపతి, మంగ నరసింహులు, కామెడీ ఉప్పలయ్య, కళ్లెం అడవయ్యలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గతంలో రద్దు చేసిన మూడు చట్టాల స్థానంలో జాతీయ వ్యవసాయ మార్కెట్ ముసాయిదాను తీసుకొచ్చిందని దీనిని రద్దు చేసే వరకు ఐక్యంగా పోరాడుతామని అన్నారు. 2024, నవంబర్ 24న విడుదల చేసిన జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విదానం (ఎన్పీఎఫ్ఎం) ముసాయిదాపై వివిధ రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను కోరిందనారు. ఈ ముసాయిదా వల్ల గతంలో రద్దయిన చట్టాలలో మార్కెట్ విధానాల రూపంలో రైతులపై రుద్దే ప్రయత్నం చేస్తున్నది. ఇది రైతుల కోసం కాకుండా, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించిన విధానం. దేశ రైతాంగం ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ వ్యవసాయ మార్కెటింగ్ విధానాల ముసాయిదాను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధానం ద్వారా కనీన మద్దతు ధరకు (ఎం ఎస్ పీ) చట్టబద్ధ హామీ ఇవ్వడంలో స్పష్టత లేకపోవడం రైతుల భద్రతకు ప్రధాన అడ్డంకిగా మారిందని, ఎంఎస్పి రక్షణ లేకుండా పోయిందన్నారు. ఈ విధానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను పక్కన పెట్టి, వ్యవసాయ మార్కెటింగ్ను కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కనిపిస్తోందనారు. ఇది రాష్ట్రాల హక్కులను హరించే చర్య అని,ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలు వ్యవసాయ ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్లో అధిక ప్రాధాన్యత పొందే అవకాశం ఉందని, కాంట్రాక్ట్ ఫార్మింగ్ ను ప్రోత్సహించే ప్రయత్నం చేస్తుంది. దీనివల్ల చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయం పై పట్టుకోల్పోయి, కార్పొరేట్ సంస్థల అధీనంలోకి వెళ్లే ప్రమాదం ఉంది. రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్ పీఓ) ప్రధాన భాగస్వాములుగా చూపబడుతున్నప్పటికీ, కార్పొరేట్ సంస్థల కేంద్రీకృత నియంత్రణకు దోహదపడుతుంది. గిడ్డంగుల ప్రైవేటీకరణ ద్వారా, రైతులు తదు ఉత్పత్తులను నకాలంలో నిల్వ చేసుకునే అవకాశాలను కోల్పోతారు. ధరల అస్థిరతలో రైతులకు భద్రత ఇవ్వాల్సిన పద్దతులు పూర్తిగా ప్రైవేట్ కంపెనీల నియంత్రణలోకి వెళ్లడం జరుగుతుందని, మార్కెట్ నియంత్రణలను తొలగించడం ద్వారా, పెద్ద సంస్థలు మార్కెట్ను పూర్తిగా అధీనంలోకి తీసుకోవడమే కాకుండా, రైతులపై ఆర్థిక ఒత్తిడి పెంచే పరిస్థితిని సృష్టిస్తోంది. వ్యాపారులు రైతుల ఉత్పత్తులను తక్కువ ధరకు కొనుగోలు చేయడం, తద్వారా అధిక లాభాలను పొందే అవకాశం ఉందనారు. చిన్న రైతులు వ్యవసాయం నుంచి వైదొలగాల్సిన పరిస్థితులు ఏర్పడుతాయి. పంటలకు సరైన ధర పొందడంలో ఇంకా ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. మార్కెటింగ్ వ్యవస్థలో కార్పొరేట్ సంస్థల ఆధిపత్యం పెరుగుతుందని, దేశ రైతాంగం ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ వ్యవసాయ మార్కెటింగ్ విధానాల ముసాయిదాను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి. దీని స్థానంలో రైతులు, వినియోగదారుల ప్రయోజనాలను కాపాడే ఒక నమగ్రమైన మార్కెటింగ్ విధానాన్ని రైతు సంఘాలు, నిపుణులు, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి తీసుకురావాలి. కనీన మద్దతు ధరకు చట్టబద్దతని కల్పించటం, మద్దతు ధర లెక్కింపులో డా. ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సు చేసినట్టుగా సి2 పైన 50శాతం కలిపి మద్దతు ధరను ప్రకటించడం, ప్రస్తుతం ఉన్న ఎపిఎంసీలలో ఆధునిక నదుపాయాలు కల్పించి బలోపేతం చేయడం, గిడ్డంగులను అధునీకరించడం, వ్యవసాయ అధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం, సహకార వ్యవస్థను బలోపేతం చేయడం, మార్కెట్ రిస్క్ నుంచి రైతులను కాపాడడం లాంటి అంశాలను పరిగణన లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పల కొమ రయ్య,జక్కు దయాకర్ రెడ్డి ఆంజనేయులు బబ్బురి పోశెట్టి కోమటిరెడ్డి చంద్రారెడ్డి బెజాడి కుమార్ ఏశాల అశోక్ సోమన ఐలయ్య చిరబోయిన రాజయ్య మామిడాల సోమయ్య నమిలి అంజిబాబు దాసరి లక్ష్మయ్య జిట్ట అంజిరెడ్డి పుట్ట రమేష్ మచ్చ భాస్కర్ ఏదునూరి మల్లేష్ చిరబోయిన కొమురయ్యలు పాల్గొన్నారు.

స్టేట్ పోలీస్ వెల్ఫేర్ సొసైటీ పెట్రోల్ బంక్, చలివేంద్రంను ప్రారంభించిన ఎస్పీ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్లగొండ పట్టణ కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ పోలీస్ వెల్ఫేర్ సొసైటీ పెట్రోల్ బంక్,చలివేంద్రం ను ఈ రోజు జిల్లా ఎస్పీ గారు ప్రారంభించారు.ప్రజలకు నాణ్యతతో కూడిన ఇంధనాన్ని అందించేందుకు గాను జిల్లాలో పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ గారు తెలియజేసారు.జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ మరణించిన పోలీసు హోం గార్డ్ కుటుంబాల సంక్షేమం కొరకు మరియు ఆర్థికంగా వెనుకబడిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది జీవనోపాధిని కల్పిస్తున్నామన్నారు. ప్రజలందరూ కూడా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాణ్యమైన ఇంధనాన్ని వినియోగిస్తూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్.ఐ సంతోష్,ఆర్ .యస్.ఐ నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన

నవతెలంగాణ-కోదాడటౌన్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ షమీం అక్తర్ రాష్ట్ర ప్రభుత్వానికి అందించిన నివేదికలో ఉన్నలో పాలను సరిచేసి శాస్త్రీయంగా అధ్యయనం చేసి వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్పీ ఆధ్వర్యంలో కోదాడ పట్టణ కేంద్రం హుజూర్‌నగర్ రోడ్ అంబేద్కర్ చౌరస్తా నుండి రంగా దియటర్ వరకు డప్పుల నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపూరి రాజు మాదిగ నియోజక వర్గ ఇన్చార్జి, జిల్లా అధికార ప్రతినిధి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగలు హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పిడమర్తి చిన్న వెంకట్రావు మాదిగ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఆవేదన వ్యక్తం చేశారు. డప్పుల ప్రదర్శన కార్యక్రమానికి మద్దతు ప్రకటించిన మాదిగ పెద్దలు కాంపాటి పుల్లయ్య, ఈ కార్యక్రమంలో యం ఆర్ పి ఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు, పిడమర్తి వెంకట్రావు ఎమ్మార్పీఎస్ కోదాడ మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు బచ్చలకురి వెంకన్న, ఎమ్మెస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు, జిల్లా కార్యదర్శి కుక్కల కృష్ణ, అనంతగిరి మండల అధ్యక్షులు కొండపల్లి సూర్య ప్రకాష్, మునగాల అధ్యక్షులు లంజపల్లి శ్రీను, మునగాల మండల ఉపాధ్యక్షులు గద్దల అశోక్ కుమార్, తెల్లబల్లి గ్రామశాఖ అధ్యక్షులు చేకూరి కృష్ణ, తేల్లబల్లి ఉపాధ్యక్షులు నేమ్మది స్వామి, ప్రధాన కార్యదర్శి, నెమ్మది కాంతారావు, సహాయ కార్యదర్శి చేకూరి ఆనందరావు, కోదాడ మండల నాయకులు చింతిరాల సురేంద్ర బాబు, కార్యదర్శి నెమ్మది సురేష్ చంటి పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణకు భారీగా తరలిన బీజేపీ శ్రేణులు

నవతెలంగాణ-రాజపేట

మండల కేంద్రానికి చెందిన ఊట్కూరు అశోక్‌గౌడ్ సోమవారం బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రాజపేట మండలం లోని అన్ని గ్రామాల నుండి పార్టీ శ్రేణులు అభిమానులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. "బిజెపి జిందాబాద్, అశోక్‌గౌడ్ నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేశారు. మొట్ట మొదటిసారిగా రాజపేట మండలానికి ప్రధాన పార్టీ మగ్గాలు లభించాయని అది క్రమశిక్షణ గల బిజెపి పార్టీకే సాధ్యమైందన్నారు. బాధ్యతల స్వీకరణ సందర్భంగా అశోక్ గౌడును శాలువాలో పుష్పగుచ్ఛాలో పూలదండలతో సత్కరించి అభినందించారు. రాజపేట మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మాజీ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి తన అనుచర వర్గంతో బిజెపి పార్టీలో చేరారు.